10.3.1995 శుక్రవారం, 12 పేజీలు. సంపుటి : 67. సంచిక : 10. విడిప్రతి : రు. 2.00లు Phone : 27354 Regd No. HNL 18

జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు. జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి.

రత్నమ్మా, రోతపట్టించావమ్మా!

కొనవూపిరితో కొట్టుక లాడుతుండిన కాంగ్రెస్ పార్టీ పరువుకు పీకనులిమి పీడ విరగడ చేసేశారు విజయవాడ శాసన సభ్యురాలు శ్రీమతి వంగవీటి రత్నకుమారి గారు. విజయవాడ కార్పొరేషన్ ఎన్నికలకు పార్టీ టిక్కెట్ల విషయంలో ఆమె ప్రవర్తించిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ వాదులందరినీ సిగ్గిల్ల చేసింది. తనమాటే చెల్లుబాటు కావాలన్న దురహంకారంతో ఆమె పిసిసి పరిశీలకులుగా వచ్చిన మాజీ మంత్రులు శ్రీ సమర సింహారెడ్డి, మాదాటి నరసింహారెడ్డిలను గెస్ట్ హౌస్ గదిలో బంధించి, బెదరించి, బిఫారాలు పెరుక్కున్నారు. తెలంగాణా వీర కిశోరాలుగా గుర్తింప బడిన వారిద్దరూ ఒక మహిళ ధాటికి చిత్తరపోయి, ప్రాణభయంతో పరుగెత్తుకొని హైదరాబాదుకు వచ్చి, బ్రతుకు జీవుడా అనుకున్నారు. ఇంత జరిగినా శ్రీమతి రత్నకుమారిని మందలించడానికి, ఆమెపై చర్య తీసుకోవడానికి పిసిసి అధ్యక్షుడికి సమయం చిక్కడంలేదు. బెదరించి పెరుక్కున్న బిఫారాలు చెల్లకుండా చేయడానికి ఆయన చేసిన యత్నమూ ఫలించలేదు. పివి నరసింహారావుగారు గ్రీన్ సిగ్నల్ ఇవ్వక పోయే సరికి, రత్నకుమారిని పార్టీనుంచి సస్పెండ్ చేయాలన్న తన నిర్ణయాన్నే సస్పెండ్ చేసుకుని ఢిల్లీలో రెస్ట్ తీసుకొంటున్నారు కమాలుద్దీన్‌గారు!

కాంగ్రెస్ పార్టీకి నిజంగా అవమానకర పరిస్థితి ఇది. అసలే ప్రజల తిరస్కారానికి గురై, నామ మాత్రావశిష్టమై వున్న పార్టీ, క్రమశిక్షణా రాహిత్యంతో మరీ దిగజారిపోయింది. అసెంబ్లీ ఎన్నికల ఓటమి పరాభవం నుంచి పార్టీ తేరుకొనేట్లు చేసి, కార్యకర్తలలో ఉత్సాహం కలించి, స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం చేయవలసిన నాయకులు స్మశాన వైరాగ్యంలో పడి పార్టీ ఆనవాళ్లు కూడా మిగలకుండా సజీవ సమాధి చేసేస్తున్నారు. తన నేతృత్వంలో పార్టీ ఘోర పరాజయం చవిచూసిందన్న పశ్చాతాపం కూడా లేకుండా సిఎల్‌పి నాయకత్వం కోసం పట్టుపట్టి సాధించుకున్న కోట్ల విజయ భాస్కరరెడ్డి గారు అసలు శాసన సభా సమావేశాలకే హాజరు కాలేదు. ఒక్క ఎమ్మెల్యేని పిల్చి మాట్లాడలేదు. పిసిసి అధ్యక్షుడు శ్రీ కమాలుద్దీన్ తన పదవికి రాజీనామా సమర్పించి, ఢిల్లీలో మకాం పెట్టి, పివి ఆమోదం కోసం ఎదురు చూస్తూ కూర్చుండిపోయారు. పివి మరెంత ఘనుడంటె ఆ రాజీనామాను ఆమోదించనూ లేదు, అట్లని కమాలుద్దీన్‌కు నచ్చ చెప్పనూలేదు. కాంగ్రెస్ నాయకుడన్న ప్రతివాడూ పార్టీని ఒక జీవన్మృత్యురాలిగా భావించి వదిలేస్తున్నారు.


ఆ శవ సదృశ సంస్థకు రత్నకుమారి ఉదంతం దహన సంస్కారంగా వుపకరిస్తున్నది. నూట పదేళ్ల చరిత్ర కల్గిన కాంగ్రెస్‌ను పట్టుకొని ఎన్‌టి రామారావుగారు "అదీ ఒక పార్టీయేనా" అని వికటాట్టహాసం చేయగల్గారంటె ప్రజల దృష్టిలో పరిస్థితి ఎంత చులకనై పోయింది అర్థం చేసుకోవచ్చు. ఈ వుదంతంలో రత్నకుమారిది ఎంత నేరమో, పిసిసి నాయకులకూ అంతే బాధ్యత వుంది. అంతకు వారం క్రితం హైదరాబాదులోని గాంధీభవన్‌లో పిసిసి అధ్యక్షుడి సమక్షంలో రత్నకుమారి, ఆమె

(కరవ 8 పేజీలో)



ప్రైమరీ మార్కెట్ కూడా రిస్క్‌లో పడిపోయింది!

ప్రైమరీ మార్కెట్‌లో పబ్లిక్ ఇష్యూల పై పెట్టుబడుల మీద ఆదాయం క్రమంగా తగ్గుతూ వస్తున్నది. ఆరు నెలల క్రితం ఇది 40 నుంచి 50 శాతంగా వుండింది. ఇప్పుడది 20 నుంచి 25 శాతానికి పడిపోయింది. ప్రైమరీ మార్కెట్ సైతం క్రమక్రమంగా రిస్క్‌గా మారుతున్నదని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. కొన్ని కార్పొరేట్ కంపెనీలు పబ్లిక్ ఇష్యూలలో పెద్ద పెద్ద పెట్టుబడులు పెట్టి, లిస్టింగ్ తర్వాత అమ్మేసి, సొమ్ము చేసుకొంటుండినాయి. అయితే ఈ అవకాశాలు సన్నగిల్లుతుండడంతో వారు చాలా జాగ్రత్త పడిపోతున్నారు. ఇటీవల వచ్చిన హెచ్‌పిసిఎల్, ఎస్సార్ ఆయిల్, ఎంఎస్ షూస్ వంటి మెగా ఇష్యూలు ఈ విషయాన్ని నిరూపించాయి. పబ్లిక్ ఇష్యూలలో వారు పేర్కొన్న ధరకు, లిస్టింగ్ తర్వాత ట్రేడ్ అవుతున్న ధరకు పెద్ద తేడా వుండడం లేదు. సిరిస్ లిమిటెడ్, రిలయన్స్ క్యాపిటల్, దమానియా ఏర్‌వేస్, టిపిఎల్ ఇంజినీరింగ్ వంటి పెద్ద పెద్ద కంపెనీల విషయంలో వారు పబ్లిక్‌కు జారీ చేసిన ధర కంటే, ట్రేడ్ అయిన ధరలు తక్కువగా వున్నాయి. చాలా కంపెనీల ధరలు ట్రేడ్



అయ్యే ధరలతో సమానంగా వుండినాయి.

ఇంకొక ప్రక్క బలహీనమైన పబ్లిక్ ఇష్యూలు బోల్తా కొడుతున్నాయి. కొన్నిటికి అతి కష్టం మీద సబ్‌స్క్రిప్షన్ లభిస్తున్నది. యాజమాన్యం సమర్థత, లాభాలకు అవకాశాలు, మంచి ఉత్పత్తులు కల్గిన కంపెనీలు మాత్రమే ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

ప్రపోర్షనేట్ అలాట్‌మెంట్ రద్దు?

పబ్లిక్ ఇష్యూలకు వచ్చే కంపెనీల షేర్లను దామాషా పద్ధతిన కేటాయించే విధానానికి స్వస్తి పలకాలని సెబి ఆలోచిస్తున్నది. ఈ విధానాన్ని 1993 అక్టోబరులో ప్రవేశ పెట్టారు. అయితే ఆచరణలో ఇది సగటు పెట్టుబడి దారుడికి నష్టం కల్గించి, పెద్ద పెద్ద కంపెనీలకు లాభం చేకూర్చుతున్నది. ధన నిల్వలు దండిగా వుండే కంపెనీలు కొత్తగా జారీ అయ్యే పబ్లిక్ ఇష్యూలలో పెద్ద పెద్ద మొత్తాలు మొత్తాలు పెట్టి, అధిక శాతం షేర్లను స్వంతం చేసుకొంటున్నాయి. కొన్ని కంపెనీలు మొత్తం ఇష్యూ సైజు కంటే 10 రెట్లు అధికంగా షేర్లకు దరఖాస్తులు చేస్తున్నాయి. ఆ షేర్లు లిస్ట్ కాగానే తిరిగి అమ్మేసి లాభాలు ఆర్జిస్తున్నాయి. నిర్మా, హెరిటేజ్ ఫుడ్స్ వంటి షేర్ల విషయంలో ఇదే జరిగింది. రిలయన్స్, వీడియోకాన్ వంటి సంస్థలు ఈ రూపంలో చిన్న పెట్టుబడి దారుడికి అన్యాయం చేస్తున్నాయి.

ఈ పద్ధతిని మార్చి కార్పొరేట్ కంపెనీలకు, ఎన్‌ఆర్‌ఐలు, మ్యూచ్యువల్ ఫండ్స్‌కు వలె నిర్ణీత కోటా నిర్ణయించాలన్న ప్రతిపాదనను సెబి పరిశీలిస్తున్నది. దీని ప్రకారం ఒక్కొక్క కంపెనీ దరఖాస్తును కనీసం 1 శాతం గరిష్టంగా, 5 శాతంగా పరిమితి విధించాలన్నది ప్రతిపాదన. దీని వల్ల చిన్న పెట్టుబడి దారుడికి వీరి నుంచి పోటీ వుండదు. ఇష్యూ సైజులో 25 శాతం చిన్న పెట్టుబడి దారుడికి కేటాయిస్తారు. వాటిలో కార్పొరేట్ కంపెనీలు పోటీకి రావడానికి లేదు.

షేర్ దరఖాస్తు చేసేటప్పుడు బ్యాంకు అకౌంట్ నంబరును ఖచ్చితంగా

(కొరవ 7 పేజీలో)

కొనదగిన షేర్లు

నాగార్జున కన్‌స్ట్రక్షన్స్

ఆంధ్రలో, బాగా వృద్ధిలోకి వస్తున్న కంపెనీ ఇది. ఇటీవలే వీరికి 62 కోట్ల రూపాయల కాంట్రాక్టు పని వచ్చింది. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటకలలో చాలా చోట్ల దాదాపు 160 కోట్ల విలువైన నిర్మాణపు పనులు చేస్తున్నారు. మొన్న సెప్టంబరు ఆఖరకు 25 కోట్ల టర్నోవర్ మీద రెండు కోట్లా 34 లక్షల నికర లాభం వచ్చింది. ఇపిఎస్ రు14లు. పిఇ రేషియో 10గా వుంది. ఒక నెల క్రితం ఈ కంపెనీ రైట్స్ ఇవ్వడానికి నిర్ణయించింది. మార్చి ఆఖరకు 70 కోట్ల రూపాయల టర్నోవర్ వచ్చే అవకాశం వుంది. లాభం హెచ్చి ఇపిఎస్ బాగా పెరుగుతుంది. ప్రస్తుతం ఈ షేర్ రు 140 ల దగ్గర ట్రేడ్ అవుతున్నది. ఒక సంవత్సరం వుంచుకొంటే పెట్టుబడికి నష్టం లేకుండా మంచి లాభం ఆర్జించవచ్చు.

ఎటర్‌నిట్ ఎవరెస్ట్

ఈ కంపెనీ పాత పేరు ఎవరెస్ట్ బిల్డింగ్ ప్రొడక్ట్స్ వీరు చేసే ఉత్పాదనల్లో ఎవరెస్ట్ ఆస్బెస్టాస్ సిమెంటు రేకుల విషయం అందరికీ తెలుసు. నూట పది సంవత్సరాల క్రితం ప్రారంభమైన పురాతన కంపెనీ ఇది. ఇందులో టాటాలకు, బెల్జియం దేశానికి చెందిన ఎటర్‌నిట్‌కు సమాన వాటాలున్నాయి. ఈ సంవత్సరం కొత్తగా ఆస్బెస్టాస్ వాడకుండా కొత్త రకం బోర్డులు తయారు చేస్తున్నారు. వీటిని ఇంటి లోపల పార్టిషన్స్‌కు వాడుతారు. 1990 లో, 1993 లో రెండు సార్లు బోనస్ షేర్లు ఇచ్చారు. సెప్టెంబరు ఆఖరకు 63 కోట్ల టర్నోవర్ మీద 11 కోట్ల లాభం ఆర్జించింది. ఈ లాభంలో కంపెనీకి బొంబాయిలో వున్న కొంత ఫ్యాక్టరీ స్థలాన్ని అమ్మగా వచ్చిన విషయం గమనించాలి. ఈ కంపెనీ ఈక్విటీ 9.87 కోట్లు; ఇపిఎస్ 13.3 రూపాయలు. ప్రస్తుతం షేరు ధర రు. 260 లు. షేర్లు బొంబాయిలో దొరుకుతున్నాయి. ఏ పరిస్థితులలోనూ నష్టం రాదు. ఏడాది పాటు కొని వుంచుకో గల్గితే మంచి లాభం గ్యారంటీ.

పసుమాయి ఇర్రిగేషన్

తమిళనాడుకు చెందిన ఈ కంపెనీ షేరు రు 60 లుగా వుంది. డ్రిప్ ఇర్రిగేషన్ సిస్టంకు సంబంధించిన పరికరాలు ఉత్పత్తి చేయడం దీని కార్యకలాపం. ఇందు కోసం వీరు ఇజ్రాయిల్ నుంచి సాంకేతిక సహకారం పొందుతున్నారు. డ్రిప్ నీటి పారుదలలో ఇజ్రాయిల్ అగ్రగామి. మొన్న సెప్టంబరు ఆఖరుకు 12 కోట్ల అమ్మకాల పై కోటి 21 లక్షల లాభం ఆర్జించింది. మార్చి నాటికి అమ్మకాలు 30 కోట్లకు, లాభం

డాక్టర్ దుర్గాప్రసాద్

3 కోట్లా 60 లక్షలకు పెరిగే అవకాశం వుంది. అప్పుడు ఇపిఎస్ రు. 10 లు అవుతుంది. బడ్జెట్‌లో ఇటువంటి ఉత్పత్తుల పై పెద్దగా పన్నులు వుండవు. వ్యవసాయాభివృద్ధి పనులకు ప్రభుత్వ ప్రోత్సాహం వుంటుంది. ఇప్పుడు రు 60 ల దగ్గర ట్రేడ్ అవుతున్న ఈ షేర్, ఏప్రెల్ నాటికి రు 100 లకు చేరుకోవచ్చు. పెట్టుబడికి నష్టం రాదు.

భారత్ రసాయన్

క్రిమి సంహారక మందులు చేసే కంపెనీ ఇది. ఈక్విటీ 4.25 కోట్లు. సెప్టెంబరు ఆఖరకు 12 కోట్ల అమ్మకాల పై కోటి 71 లక్షల నికర లాభం వచ్చింది. ఇపిఎస్ రు. 60 లు; పిఇ రేషియో 7.3! మార్చి నాటికి అమ్మకాలు ఇదే వేగంతో జరిగితే ఇపిఎస్ 9 నుంచి 10 రూపాయలకు పెరగవచ్చు. అప్పుడు 47 రూపాయలుగా వున్న షేర్ మే నాటికి రు 80 అవుతుందని అంచనా. పెట్టుబడికి నష్టం రాదు.

విద్యుత్ కోత

విద్యుత్ కోత విషయంలో రాష్ట్ర ప్రజలు అనవాయితీగా ఈ వేసవిలోనూ చీకటి నరకం అనుభవిస్తున్నారు. మార్చి 1తేది నుంచి నగరాలు, పట్టణాలతో సహా రోజుకు మూడు గంటల పాటు దీపాలారిపోతున్నాయి. ఫ్యాక్టరీల లోని యంత్రాలు నగం పూట విశ్రాంతి తీసుకుంటున్నాయి. పొలాల్లోని మోటర్లు రోజులో పాతిక సమయం కూడా పని చేయలేక పోతున్నాయి. తెలుగుదేశం తొలిసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, అంటే, దాదాపు పదేళ్ల క్రితం నుంచి ఇటువంటి కరెంట్ నరకం అనుభవిస్తూనే వున్నాం మనం. వారు దిగి కాంగ్రెస్‌ను గద్దె నెక్కించారు; కాంగ్రెస్‌ను క్రిందకు త్రోసి మళ్లీ వారే పైనెక్కి కూర్చున్నారు. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా ప్రజల తలరాత మాత్రం మారలేదు.

రాష్ట్రంలో కరెంట్ అవసరానికి, ఉత్పత్తికి మధ్య పెద్ద అఘాతం ఏర్పడిందని పదేళ్ల క్రితమే గుర్తించారు. ఏటికేడాది అది మరింత పెరిగిపోతున్నదని తెలుసు కొంటూనే వున్నారు. కేవలం హైడల్ విద్యుదుత్పత్తి మీద ఆధారపడితే ప్రతివేసవిలో ఈ నరకం తప్పదని పసి పిల్లవాడికి కూడా అర్థమై దశాబ్దం దాటింది. కానీ థర్మల్ విద్యుత్ కేంద్రాల స్థాపనకు ఏ మాత్రం ఆసక్తి, ఆతృత కన్పరచలేదు పాలకులు. కరెంట్ ఉత్పత్తిలో దారుణంగా విఫలమై రాష్ట్రాన్ని చీకట్లో ముంచెత్తారని ఎన్‌టిఆర్‌ను ఐదేళ్లపాటు ఆడిపోసుకున్న కాంగ్రెస్ నాయకులు తాము అధికారంలో వున్న తదుపరి ఐదేళ్లూ ఈ విషయంలో చేసిన కృషి శూన్యం. హైడల్ యూనిట్లపై ఆధారపడే దుస్థితి తొలగనందు వల్ల రిజర్వాయర్ల నీటి మట్టం తగ్గిపోవడంతో ఇప్పుడు దాదాపు 1350 మెగావాట్ల లోటు ఏర్పడుతున్నది. యూనిట్లలో ఇది 16మిలియన్ యూనిట్లకు సమానం. విద్యుత్ అవసరం 94 మిలియన్ యూనిట్లు అయితే, ఉత్పత్తి 78 మిలియన్ యూనిట్లకు తక్కువగా వుంది. ముద్దనూరు థర్మల్ కేంద్రంలో ఒక యూనిట్ హఠాత్తుగా చెడిపోవడం వల్ల అదనంగా 210 మెగావాట్ల ఉత్పత్తి ఆగిపోయింది. మూలిగే నక్కమీద తాటికాయపడి పడింది సమస్య.

ఒక వైపు పారిశ్రామికీకరణ, వ్యవసాయ పంపుసెట్ల విస్తరణవల్ల విద్యుత్ డిమాండ్ ఏటికేడాది పెరుగుతుంటే, మరొక ప్రక్క పాలకుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్పత్తి దుత్పత్తి ఏమాత్రం పెరగడం లేదు. కొత్త థర్మల్ కేంద్రాల స్థాపనకు ప్రభుత్వం దగ్గర పైసలు లేవు. ప్రైవేటు రంగంలో ప్రోత్సాహం ఇవ్వడానికి సరైన రాజకీయ నిర్ణయం తీసుకోలేకున్నారు. ఐదేళ్లూ కాలయాపన చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చివరలో కృష్ణపట్నం విద్యుత్ కేంద్రానికి అనుమతి మంజూరు చేస్తే, ఎన్‌టిఆర్‌తో దాన్ని రాజకీయ కారణాలతో మూలకు నెట్టేశారు. కొత్తగా 23 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదుర్చుకొంటే అది వివాదంలో పడి కోర్టుల కెక్కింది. ఈ వివాదాలు, వ్యాజ్యాలు పరిష్కార మయ్యేది ఎప్పుడో. ప్రాజెక్టుల నిర్మాణం పని మొదలయ్యేదెప్పుడో. ఆ ప్రాజెక్టుల నుంచి విద్యుత్ బయటకు వచ్చేదెప్పుడో. అందుకు ఇంకెన్నాళ్ల సమయం పడు తుందో ఎవరి వూహ కూ అందడం లేదు.

జమీన్‌రైతు

మరి అంత కాలం రాష్ట్రము, ప్రజలు, పరిశ్రమలు కరెంట్ కోతతో ఈ రకంగా సతమతం కావలసిందేనా? ఈ సమస్యకు నిష్కృతి లేదా?

పాలకులకు ఇప్పటికైనా కనువిప్పు కల్గితే కనీసం మరి రెండు, మూడేళ్ల లోపల రాష్ట్రం విద్యుత్ కోత శాపం నుంచి తప్పించు కొంటుంది. అవినీతికి, తమకు వ్యక్తిగతంగా చేకూరే ధన లాభానికి, ఇతర ప్రయోజనాలకు కక్కుర్తి పడి, రాజకీయ స్వార్థంతో ప్రైవేటు రంగ విద్యుదుత్పాదనపై నిర్ణయాలు తీసుకోవడం మాని, నిజంగా ఆ రంగంలో నిపుణత, సమర్థత, వనరులు కల్గిన వారిని ఎంపిక చేసి, నిర్ణీత వ్యవధిలో లక్ష్యం నిర్ణయించి ప్రోత్సహిస్తే కనీసం ఈ దశాబ్దాంతానికైనా ఆంధ్రప్రదేశ్ అంధ కారం నుంచి బయటపడుతుంది. లేకుంటే నూతన శతాబ్దంలోకి చీకట్లో ...డ్డివాళ్ల వలె తడుము కొంటూ కాలూనవలసి వస్తుంది. ఇరుగు పొరుగు రాష్ట్రాల వారు మనల్ని చూసి నవ్విపోతారు; రాష్ట్ర అభివృద్ధి అడుగంటుతుంది.

జమీన్‌రైతు

9-3-45

పేజీలు : 4 వెల : 0-1-6

నేటి వెంకటగిరి పరిస్థితులు

తెగాలేదు, ముడిబడాలేదు.

జమీందారు మధ్య. రైతుల మధ్య రాజీ సంభాషణలు గతవారం ముగిసి పోయినట్లు అనుకున్నాము గాని, యివతల మళ్లీ కొంత సంభాషణ సాగుతున్నది. ప్రధానమైన కంచపుల్లరి మొత్తం విషయంలో రైతులే జమీందారిష్ట ప్రకారం వప్పుకోడానికి సిద్ధపడ్డా, ఈ మొత్తానికిచ్చే రశీదు విషయంలో పేచీ వచ్చింది. రైతులు మామూలు ప్రకారం రశీదులివ్వమంటారు. జమీందారు కొత్త కొత్త షరత్తులంతా విధిస్తున్నారు. ఈ సమయం తప్పిపోయిన తర్వాత మళ్లీ రైతుల దుంపతెంపవచ్చునని ఆలోచిస్తున్నారేమోనని రైతులుభ యంతో సంకోచిస్తున్నారు. ఈ రశీదు పేచీ వదిలితే తర్వాత ఆకు, కొట్టె, కంప, వగైరాల విషయాలు తెగవలసి యున్నవి. ఈ పేచీ తెగిపోవడం జమీందారుద్యోగులకు ఏమాత్రం యిష్టమున్నట్లు కనబడదు. రాఘవులు నాయుడుగారి యంత్రాంగానికి సరిపొయ్యే కోటయ్య నాయుడు తహశీల్దారుగిరినీ గూడా దిగుమతి జేశారు. రాఘవులు నాయుడుగారి అధ్వర్యాన్ని తప్పిస్తే తప్ప యిది పరిష్కారం కాదేమోనన్పిస్తుంది. ఇంతకంటె కార్యచతురుడు, రైతుల మధ్య. జమీందారుమధ్య సంజాషిచేయగల సమర్థుడు రామస్వామయ్యంగారినేల యీ కార్యానికి నియోగించకూడదు? ఇతర చెడ్డ లెన్నియున్నా వెనక పేచీ బెట్టడానికి యిప్పుడే సందులు వెతికే కుచ్చితం అయ్యరుకు లేదని నావూహ. ఇరువురకు పేచీ నివారణ మార్గం సూచించగలడు, చేయగలడు గూడా. కాని యీ మాట యెవరు వింటారు? అదీ గాక యీ సూచన మేంబేశాం కాబట్టి కలలోగూడా యీ సలహాను అంగీకరించబోరు. అయినా వున్న మాట చెప్పడంలో తప్పేముంది?

* * *

50 ఏళ్ళ క్రితం ఈ వారం

ఆంధ్రరైతాంగ విద్యాలయం

ఏప్రెల్ 15నుండి : నిడుబ్రోలులో

ప్రిన్సిపల్ : శ్రీ ఆచార్యరంగా

ఎప్పటివలెనే యీ సంవత్సరం గూడ ఏప్రెల్ 15 తేది నుంచి 6 వారాలపాటు ఆంధ్ర రైతాంగవిద్యాలయం (వేసంగి పాఠశాల) నిడుబ్రోలులో నడుపబడును. ఆచార్య రంగాగారు విద్యాలయ ప్రిన్సిపల్‌గా వుంటారు. ప్రముఖ ఆంధ్ర ఆంధ్రేతర ఉపన్యాసకులు గూడ విద్యాలయానికి వస్తారు. సీటుకొరకై

కొరవ 10 పేజిలో

నీతులు చెప్పే శేషన్ కోర్టు ఖర్చు ఎవరు భరించాలి?

తనతో పాటు ప్రభుత్వం నియమించిన ఇద్దరు కమీషనర్ల అధికారాల విషయమై ఎన్నికల కమీషనర్ టి.ఎన్. శేషన్ కోర్టు కెక్కారు. మిస్టర్ క్లీన్‌గా ప్రజలను భ్రమింపజేసే శేషన్ దుబారా తనానికి పై కేసు విషయాన్నే వుదాహరణగా చెప్పవచ్చు. ఈ కేసును వాదించడానికి న్యాయవాదులు స్వామి, పాల్కి వాలాలకు కోట్లాది రూపాయల ఫీజులు చెల్లిస్తున్నారు. ఈ డబ్బును ఎన్నికల కమీషన్ నిధుల నుండి శేషన్ ఖర్చు పెడుతున్నట్లు తెలుస్తోంది. అధికారం తనదేనని కోర్టుకెక్కడం శేషన్‌గారి స్వయం నిర్ణయం గనుక ఈ కోర్టు ఖర్చులకు ఫీజులను శేషనే స్వయంగా చెల్లించాలి. ఎన్నికల నిధి నుంచి ఖర్చు చేయడం తగదు. అసలు చట్టం ఇటువంటి ఖర్చుల అధికారాన్ని కూడా ఆయనకు దఖలు పర్చిందా? స్వంత అధికారం పరిరక్షించు కోవడానికి ప్రజల డబ్బు దుర్వినియోగం చేయడం తగదు.

ఆత్మకూరు -వి. సూర్యనారాయణ

జనవాణి

విద్యుత్‌శాఖకు విద్యార్థుల విన్నపం!

ఎండలు ముదరక ముందే కరెంటు కోత వచ్చేసింది. పట్టణ ప్రాంతాలలో అధికారికంగా మూడు గంటలపాటు కోతంటున్నారుగాని అనధికారికంగా అంతకంటె ఎక్కువగానే కోత విధించి ఇబ్బందుల పాలు చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా, ఎవరెంత అరచి గీపెట్టినా ఈ బాధకు పరిష్కార మార్గం కన్పించడంలేదు. విద్యుత్ బోర్డు విద్యార్థులపై కొంచం కనికరం చూపితే పరీక్షల సీజన్‌లో చదువులు గండి పడకుండా సాగుతాయి. మార్చి చివరివారం నుంచి మే వరకు సాగె వివిధ పరీక్షల సీజన్‌లో రాత్రివేళలు, వేకువ ఝామున కరెంట్ కోత లేకుండా చూసి విద్యార్థులను ఆదుకోవాలని అధికారులకు మనవి చేస్తున్నాను.

నెల్లూరు -టి. ధనశేఖరరెడ్డి.

స్వయం ఉపాధికి సహాయ నిరాకరణ

ప్రభుత్వ శాఖల్లో వుద్యోగ నియామకాలు తగ్గిపోయి - ప్రైవేట్ సంస్థలలో వుద్యోగ అవకాశాలు కూడా ఇదే దారిన నడుస్తున్నాయి. చదువుతున్న నిరుద్యోగులకు మిగిలింది స్వయం ఉపాధి పథకాలు. ప్రకటనల వరకు బాగానే వున్నాయి. రుణాలు తీసుకోవడానికి ఎటువంటి పూచీ ఇవ్వనక్కర్లేదని పైరవీలు పనిలేదని అంటున్నారు. కాని ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతున్నది. పథకాల ఎంపికలో నిరుపేదలకు ఎటువంటి ప్రాధాన్యతా ఇవ్వడం లేదు. పైరవీ చేసుకున్న వారికి రుణాలు లభిస్తున్నాయి. పలుకుబడి లేని అభ్యర్థులను ఎంపిక చేసినా రుణాలు మంజూరు కావాలంటే స్థిరాస్తులు పూచీ కావాలంటున్నారు. దరిమిలా అర్హుల నిరాశకు గురవుతున్నారు. దీనివల్ల స్వయం ఉపాధి పథకాలు నీటిమీద రాతలవుతున్నాయి. ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాల అమలును సమీక్షించ

(కొరవ 10 పేజిలో)

వార్డులో పోటీకి వందల్లో ఎగబడ్డారు!

నెల్లూరు మునిసిపాలిటీకి జరుగబోవు ఎన్నికల్లో కౌన్సిలర్ల పోటీకిదాఖలైన నామినేషనామినేషన్ల సంఖ్య మొత్తం 362.

ఇందులో కాంగ్రెస్ 44 వార్డులలో; తెలుగుదేశం 32 వార్డులలో; బిజెపి 25 వార్డులలో; సిపియం 11 వార్డులలో; సిపిఐ 4 వార్డులలో పోటీ చేస్తున్నాయి. ఒక్క 5 వార్డులో ముఖా ముఖిపోటీ జరుగుతుండగా, మిగిలిన 43 వార్డులలోనూ బహుముఖ పోటీలే.

1వ వార్డు

మహమ్మద్ అజీర్(కాం); మండవ రామయ్య (తె.దే.); మూలం రమేష్ (సి.పి.యం); జంగాల సుధీర్ బాబు (బి.జె.పి); షేక్ మొహిద్దీన్, సుంకర చెన్నయ్య (ఇండిపెండెంట్లు).

2 వారు

బండి కామేశ్వరీరావు (కాం); షేక్ ఖాజా రహంతుల్లా (సి.పి.యం); ఎ. చిన్న పేరయ్య (బి.జె.పి); యం. అంకిరెడ్డి, షేక్ జిలాని, చేబ్రోలు బాలకృష్ణయ్య, షేక్ మహబూబ్ బాషా, షేక్ మీరాజాన్, సాదా రమణయ్య, దాచూరి విష్ణు, విడవలూరు విజయకుమార్, ఉయ్యాల వెంకటేశ్వర్లు ఇండిపెండెంట్లు.

3 వార్డు

టి. రఘురామిరెడ్డి (కాం); కె. ఈశ్వరరెడ్డి (తె.దే.); సాదా రమేష్ (బి.జె.పి); షేక్ అబ్దుల్ రషీద్, కోడూరి ఆనందరావు, పఠాన్ కాలేషా, బిట్టిన

నెల్లూరులో 44 వార్డులకు 325 మంది రంగంలో నిలబడి వున్నారు!

బోయిన కొండయ్య, పి. బాలాజీ, కె. వెంకటేశ్వరరావు, టి. శ్రీనివాసులు, బి. వెంకటశేషయ్య, ఆర్. సీతారామిరెడ్డి ఇండిపెండెంట్లు.

4వార్డు

కె. శ్రీనివాసులు (కాం); యన్. కనకయ్య(తె.దే); కె. చిన బాలయ్య (బి.జె.పి); యస్. అనిల్ కుమార్, కె. చంగల్‌రాజా, టి. పురుషోత్తం, కె. రాధాకృష్ణయ్య, బి. శీనయ్య, టి. శ్రీధర్, చిరతానూరు శంకరయ్య ఇండిపెండెంట్లు.

5వార్డు

పాశం సుధారాణి (కాం); పెళ్ళూరు విజయలక్ష్మి (తె.దే.);

6వార్డు

ఎ. దశరథ కుమారి (కాం); గుత్తా వెంకట సరస్వతి (తె.దే); గంగిరెడ్డి మాధవి- (స్వ).

7వార్డు

కె. గౌరీశంకర్ (కాం); షేక్ బాషా సాహెబ్ (సి.పి.యం); పమాధి శ్రీనివాసులు (బి.జె.పి); కె. రామయ్య, జి. వెంకటసుబ్బయ్య, నార్ల సుబ్బరాయుడు, షేక్ మస్తాన్- స్వతంత్రులు.

8వార్డు

పేరూరి సుశీల(కాం); కోట లక్ష్మి కుమారి(తె.దే.); పి. వకుళ మల్లికాదేవి, వి. సంధ్య- స్వతంత్రులు.

(కరప 8 పేజిలో)

సణుగుడు

* మాగుంట సుబ్బరామరెడ్డి గారికి మెనీ.... మెనీ... థ్యాంక్స్!

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి గారికి నాపై అంతటి ఆదరాభిమానాలు, ప్రేమ పొంగు కొచ్చినందుకు ఆయనకు ఏ రూపంలో కృతజ్ఞతలు చెప్పాలో తెలియకుండా వుంది. నిన్నటి (9తేది) ఉదయం దినపత్రికలో ఆయన నన్ను, మా పత్రికను పతాక శీర్షికలో పైకెత్తి మరీ ప్రచారం కల్పించారు. అది తిట్టడానికి పుద్దేశించినదైతే కానివ్వండి కాని, దిన పత్రికల హెడ్‌లైన్లలో పేరు, ఫోటో, కార్టూన్‌లు ప్రచురితం కావడం అందరికీ లభించే అదృష్టమా? ఒక స్థాయి, గుర్తింపు వుంటె తప్ప అది సాధ్యం కాదు. సుబ్బరామరెడ్డి గారు దయార్ద్ర హృదయంతో, ఉదార భావంతో, పెద్ద మనసు చేసుకొని నాకు లేని స్థాయిని, గుర్తింపును కల్పించడానికి ప్రయత్నించినందుకు ఆయనకు మెనిమెని థ్యాంక్స్ చెప్తున్నాను.

నిజంగానే ఆయనకు నామీద ప్రత్యేకాభిమానం వుండి వుండాలి; లేకుంటే అంత పెద్ద ప్రాముఖ్యతా? మొదటి పేజీలో 108 పాయింట్ల సైజు అక్షరాలలో హెడ్డింగ్; 3కాలాల సైజు కార్టూన్; వంద సెంటిమీటర్లకు పైగా వార్త... పైపెచ్చు ఈ రోజునుంచి తమ పత్రికలో 'జమీన్‌రైతు వాగుడుకు విరుగుడు' అనే శీర్షికను ప్రారంభించి ప్రతిదినం మా నామస్మరణ చేయబోతున్నామన్న సందేశం! ఒక పత్రికగా జమీన్‌రైతుకు, వ్యక్తిగా నాకు వారంత దయతో, అభిమానంతో, ప్రేమతో అనుదిన ప్రచారం

డోలేంద్ర

కల్పిస్తానంటుంటె ఎందుకు కాదనాలి? ఉత్త పేరు వ్రాసి సరిపెట్టేకంటె నాఫోటో కూడా వేస్తే మరింత మంచి ప్రచారం కదా? అది వారి దగ్గర వున్నట్లులేదు. అందువల్ల వారి పత్రికా కార్యాలయానికి ఈరోజే నా ఫోటో ఒకటి పోస్టులో పంపుతున్నాను. రేపటి సంచికలో దాన్ని ప్రచురిస్తే మళ్లీ థ్యాంక్స్ చెప్తాను. ఉత్త పేరు వ్రాస్తే జనానికి తెలియడానికి నేనేమైనా పబ్లిక్ ఫిగర్‌నా? పాపులర్ నాయకుడ్నా? ఇట్ల సరసన ఫోటో కూడా వేస్తే వీధిలో తిరిగేటప్పుడు జనం నన్ను గుర్తించి, అంత పెద్దాయన చేత అంతంత ఘాటైన తిట్లు తింటున్న నాలో ఏమి ప్రత్యేకత వుందోనని విశేషంగా గమనిస్తారు కదా? ఎటు నా

(కరప 11 పేజిలో)

ముందు కౌగిలింతలు...వెనుక వెన్నుపోట్లు

నెల్లూరుమునిసిపల్ ఎన్నికల రణరంగం మాయాజాలాన్ని తలపింప జేస్తున్నది. ఎవరు ఎవరివైపు వున్నారో, ఎవరు ఎవర్ని సమర్థిస్తున్నారో, ఎవరు ఎవర్ని నమ్మించి వంచిస్తున్నారో అర్థమే కావడం లేదు. అంతా మాయగా వుంది.

నిన్నటి వరకు వీధుల్లో నిలబడి మాటల ఈటెలు విసురుకున్న ఆనం, మాగుంటలు ఇప్పుడు మురిపాలాడు కుంటున్నారు; మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో భుజం భుజం కలిపి పనిచేసుకున్న రమేష్‌రెడ్డి, వైటి నాయుడులు ఒకర్ని చూసి ఒకరు తిరిగి పోయారు.

తెలుగుదేశంలో ఎమ్మెల్యే శ్రీ టి. రమేష్ రెడ్డి ఛైర్మన్ టిక్కెట్ వైటి నాయుడుకు ఇవ్వడం పట్ల తీవ్ర అసంతృప్తితో వున్నారు. మార్పుకోసం చివరి వరకు చేసిన ప్రయత్నాలు ఫలించ లేదు. ఎన్‌టిఆర్ నిక్కచ్చిగా చెప్పెయడంతో బాధతోనే తిరిగి వచ్చారు. ఆ మనస్తాపం కౌన్సిలర్ల టిక్కెట్ల పంపిణీలో బాగా ప్రస్ఫుటమైంది. డేగా నారసింహారెడ్డి గారి ఇంట్లో వైటి, రమేష్ లిద్దరూ గంటల పర్యంతం వాదులాడు కొన్నారు. టిక్కెట్ కౌన్సిలర్ల టిక్కెట్ల పంపకం జరిపించేశారు. ఆయన వైటికి చేసిన ఒకే ఒక ఉపకారం- సిపిఎంతో విబేధించకుండా సర్దుబాటుకు సమ్మతించడం. వైటి పట్ల మొదటి నుంచి సానుభూతి వున్న సిపిఎం పార్టీ మనస్ఫూర్తిగా పనిచేస్తున్నది. కాని రమేష్‌రెడ్డి ఇష్టా ఇష్టాల ప్రకారం ఎంపికైన కౌన్సిలర్ అభ్యర్థులకు, వైటికి సమన్వయం కుదరడంలేదు. తెలుగుదేశం కార్యకర్తలలో గందరగోళ పరిస్థితి నెలకొని వుంది. ఎన్నికల తేది వారానికి దగ్గరగా వచ్చేసిన ఈ సమయంలో ఇంత పెద్ద టౌన్‌లో చెల్లా చెదరుగావున్న పార్టీ యంత్రాంగాన్ని చక్కదిద్దు కోవడం వైటికి అలివయ్యే పనేనా? కాని అతనిలో గెలుపు పట్ల ఆత్మవిశ్వాసం మాత్రం దండిగా వుంది. రమేష్‌రెడ్డి ప్రత్యక్షంగా పార్టీకి ఎక్కడా అపకారం చేయడం లేదు; చేయడు కూడా!కాని ఉత్సాహంగా ప్రోత్సాహం ఇవ్వగలడా? సందేహమే!

> **నెల్లూరు మునిసిపల్ ఎన్నికల రాజకీయ చిత్రం సుందరముదనష్టంగా వుంది.!**

కాంగ్రెస్‌కు సంబంధించి ఆనం, మాగుంట వర్గాలు మమేకమై పోవడం మునిసిపల్ ఎన్నికల స్పెషల్ న్యూస్. జకెరెడ్డి సారా చెంబు తాడు పట్టుకుని లాగుతుంటే; వేనాటి చంద్రారెడ్డి, కల్లూరుపల్లి నరసారెడ్డిల రాయబారాలతో ఆనం వివేక, రామనారాయణరెడ్డి లిద్దరూ మాగుంట సుబ్బరామరెడ్డితో రాజీ పడిపోయారు. కౌన్సిలర్ల టిక్కెట్ల పంపకంలో వారికి పెద్ద కోటా ఇచ్చారు. ఎన్నికల ప్రచార నిర్వహణ పివి ప్రసన్నరెడ్డి డైరక్షన్‌లో సాగేందుకు సమ్మతించారు. స్మూత్‌గా జరిగిపోయింది పరిణామం. అయితే బాకులతో పొడుస్తామని భయపెడుతుండిన వారు, బంతిపూల మాలలతో ఆదరిస్తున్నారన్న సంతోషంలో ఆమింతకాలం అనుసరించిన జనార్ధనరెడ్డి సంగతి మర్చిపోయారు సోదరులిద్దరూ. టిక్కెట్ల పంపకంలో జనార్ధనరెడ్డి ప్రత్యక్షంగా జోక్యం చేసుకొనప్పటికి ఆయన అనుచరులైన ఒక రిద్దరికి అవకాశం ఇవ్వరాదని మాగుంట పెట్టిన షరతును ఆమోదించ వలసిరావడం వల్ల ఇద్దరి మధ్య ఎడబాటు ఏర్పడింది. అది అఘాతం వలె పెరిగిపోయింది.

లోలోపల పళ్లు నూరు కొంటున్నారు; ఐదారేళ్లుగా జనార్ధనరెడ్డి నీడవలె మెలగిన ఆనం సంజీవరెడ్డి గారు మాటా మంతీ లేకుండా గృహాంత ర్భాగంలో మథన పడుతున్నారు; "నన్ను ఓడించిన వివేకాను నేను గెలవనిస్తానా" అని ఆగ్రహంతో వుడికి పోతుండిన పివి ప్రసన్నరెడ్డి ఇప్పుడు వివేకాకు ఓట్లేసి గెల్పించండని జీపెక్కి తిరిగి చెప్తున్నారు. గందరగోళంగా జరిగి పోతున్నాయి మార్పులన్నీ. టిక్కెట్ కేటాయింపు ప్రకటన వెలువడే రోజుకు, నామినేషన్ల విత్‌డ్రాయిల్స్‌కు మధ్య 24 గంటలలోపలే ఈ సినిమా రీలు చకచకా సంపాదించానన్న ఉత్సాహంతో, ఆత్మవిశ్వాసంతో వున్న వైటి తొందరపాటుకు లోనై ఒక్క 4వార్డు తనకు ఇస్తే, తక్కిన 43 వార్డులూ వదిలేస్తానని చెప్పాడు. అదే అవకాశమని రమేష్ రెడి అన్నాడు. నిజానికి 4 వార్డులో వైటికి ఆప్త అనుచరులుండి కాదు- అక్కడ సంక్రాంతి కళ్యాణ్ తనకు విరోధి కాబట్టి, టిక్కెట్ రానివ్వకుండా చేయాలన్నాడట. అధికారోత్సాహం మనిషిలో ఆలోచనను నశింప జేస్తుందను కుంటాము. వైటి నోట ఆ మాట వచ్చిన గంటలోగా రమేష్‌రెడ్డి

అయితే మాగుంట వర్గం ఆనం వారితో పై స్థాయిలో రాజీ పడిందికాని, అనుచరుల స్థాయిలో మనసులు కలవడం లేదు. చాలా వార్డులలో మాగుంట అనుచరులు స్వతంత్రులుగా నిలబడి ఛైర్మన్ ఓటు వివేకాకు కాకుండా, వైటికి వేయాలని ప్రచారం చేస్తున్నారు. జకెరెడ్డి అనుచరులూ ఒక వార్డులో ఇదే మార్గమనుసరిస్తున్నారు. జనార్ధనరెడ్డి అనుచరులు అవమాన భారంతో ఎన్నికలకు దూరంగా జరిగిపోతున్నారు. మంచి జరుగుతుందని మనసు చంపుకుని కలయికకు సిద్ధపడి[...] పరిస్థితులిట్లా వికటించి వి[...] సంకటంలో పెడుతున్నాయి.

ఓటర్ల మనోభావం ఎట్లా వు[...] అన్న విషయం స్పష్టపడటం లేదు. రెం[...] పార్టీల ప్రచారం ఇంకా వేడెం[...] పోవడంతో ఎన్నికల వాతావర[...]

> **మాగుంట, ఆనం ముద్దు మురిపాలు; జనార్ధనరెడ్డితో ఎడబాటు; వైటి, రమేష్ సవతి పోరు ; నాయకులు కలిసినా అనుచరులు మారలేకున్నారు!**

కన్పించడంలేదు. సహజంగా టౌ[...] కాంగ్రెస్‌కు అనుకూల వాతావర[...] వుండాలి. మండలాల ఎన్నికల[...] పరిశీలిస్తే- మూడు నెలల క్రి[...] అసెంబ్లీ ఎన్నికల్లో వెల్లి వి[...] తెలుగుదేశం మోజు మాసిపోయిన[...] స్పష్టమౌతున్నది. గ్రామాలలోనే అ[...] మార్పు వుంటే, టౌన్‌లో మరీ ఎక్కు[...] వుండాలి కదా?

కొరవ 7 పేజీ[...]

నెల్లూరు నలుచెర్గుల్లో

విమర్శకుడు

రంగడి తిరునాళ్లు

శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి తిరునాళ్ల 12 తేది నుంచి మొదలవుతున్నది. 17 తేది గరుడ సేవ. 18 తేది కళ్యాణం. 19 తేది తేరు.

జనార్దన రెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి పది రోజుల ఎన్నికల ప్రచారం తర్వాత రేపు (11 తేది) హైదరాబాదు తిరిగి వెళ్తున్నారు.

మండలాలలో కాంగ్రెస్ విజయం?

మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు ముగిశాయి. తుది దశ పోలింగ్ ఈ రోజు (10 తేది) పూర్తయింది. ఫలితాలు పరిశీలించి చూస్తే ఈ రెండు ఎన్నికల ఫలితాల గురించి చర్చ అనవసరం. అన్నీ తెలుగుదేశం పరం కావాలి. కాని పరిస్థితి అట్లా కన్పించడం లేదు. చాలా మండలాలలో కాంగ్రెస్ మంచి వూపు మీద వున్నట్లుంది. మూడు నెలలలోనే ఓటర్లలో ఇంత మార్పు సాధ్యమా అన్పిస్తున్నది వాతావరణం చూస్తుంటే! లెక్కింపు పూర్తయితే తెలుగుదేశం ఎమ్మెల్యేలకు దిమ్మ తిరిగే నిజాలు తెలిసి వస్తాయి.

గూడూరులో దేశం?

గూడూరు మునిసిపాలిటీలో పెత్తనం సంపాదించ దానికి రాపూరు ఎమ్మెల్యే శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి చేసిన ప్రయత్నం సఫల మైంది - మంత్రిని ఋరిడి కొట్టించి అధిక భాగం వార్డులకు ఆయన తన అనుచరులకు టిక్కెట్లు ఇప్పించారు. ఛైర్మన్ అభ్యర్థి పాకం సునీల్ కుమార్ మంత్రి క్యాండిడేట్‌గా ప్రచారంలో వున్నా విజయ మోహన రెడ్డి మద్దతు వుంది. ఎమ్మెల్యే శ్రీ బల్లి దుర్గా ప్రసాద్ ఎందువల్లో పెద్దగా టిక్కెట్ల పంపిణీలో పట్టు సంపాదించ లేకపోయారు.

కాంగ్రెస్ ఛైర్మన్ అభ్యర్థికి పెద్ద పోటీ ఏర్పడింది. ఎల్లసిరి గోపాల రెడ్డి తన స్వంత అనుచరుడైన రగ్గేలు సురేంద్ర బాబుకు ఇప్పించాడు. సురేంద్రను గెల్పించే బాధ్యతనూ తనే భుజాల మీద వేసుకున్నాడు.

వేమారెడ్డి రామచంద్రా రెడ్డి గారు శత పోరినా ఒక్క వార్డులో కూడా తన అనుచరులకు దేశం టికెట్ ఇప్పించ లేకపోయారు. కాంగ్రెస్ వుండి వుంటే 28 టికెట్లు తానే పంచి వుండే వాడు కదా! ఆ కోపంతో ఆయన సేనాధిపతి కోడూరు శ్రీనివాసులు రెడ్డి అన్ని వార్డులలో తమ ప్యానల్ క్రింద స్వతంత్ర అభ్యర్థులను పోటీకి నిలబెట్టారు. రామచంద్రా రెడ్డి గారికి సంకటమైన పరిస్థితి ఇది. దేశం తిరుగుబాటు దారుగా వ్యవహరించలేరు; అట్లని అనుచరులను వదులు కోలేరు. గెల్చే అవకాశాలు చెప్పమంటే, తెలుగుదేశం సునీల్ కుమార్‌కే ఎక్కువ. ఆయన్ను ఇప్పుడే ఛైర్మన్‌గా ప్రకటించేయ వచ్చు. కాంగ్రెస్‌ను 10 వార్డుల్లో గెల్పించ గల్గితే గోపాలరెడ్డి విజయం సాధించి నట్లే లెక్క.

కావలిలో కాంగ్రెస్?

కావలి మునిసిపాలిటీలో గెలుపు తన వ్యక్తిగత ప్రతిష్టగా భావించి పోరాడు తున్నారు శ్రీ వంటేరు వేణుగోపాల రెడ్డి. ఛైర్మన్ అభ్యర్థిని తీమారి రాధామాధవి ఆయన ఎంపికే! ఎమ్మెల్యే యానాది రెడ్డి గారు కాని, మునిసిపల్ నాయకుడు గ్రంధి యానాది శెట్టి కాని అంత సులభంగా వారిని వదలి పెడతారా? అందులోనూ యానాది శెట్టి వైస్ ఛైర్మన్ కావాలనే కోరికతో వున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని శ్రీమతి చలంచర్ల దేవసేనను గెల్పించడం యానాది రెడ్డి గారు ప్రతిష్టగా తీసుకొని వున్నారు.

వివరంగా పై వారం చర్చించు కుందాం!

వివేకానంద జయంతి

వర్తమాన సమాజం ఆధ్వర్యంలో 12 తేదీ టౌన్‌హాల్‌లో వివేకానంద జయంతి సభ జరుగుతుంది. శ్రీ వివిఎస రామచంద్ర రావు గారు మాట్లాడి సన్మానం స్వీకరిస్తారు.

త్యాగరాజ ఆరాధనోత్సవాలు

త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు 21 నుంచి 27 తేది వరకు టౌన్‌హాల్ ఆవరణంలో జరుగుతాయి.

మునిసిపాలిటీ
ఏడో పేజీ కొరవ

దేశం చంద్రశేఖర రెడ్డి ధాన్సు కొట్టేయవచ్చు.

31 వార్డు కెవిఆర్ చంద్రయ్య స్వంతం; కాంగ్రెస్ మోహనయ్యను గెల్పించే బాధ్యత ఆయనదే కదా? కాని, దేశం పిచ్చిరెడ్డి ఘటికుడే; చూడాలి!

32 వార్డులో కాంగ్రెస్ - శ్రీమతి రాళ్లపల్లి సుబ్బులక్ష్మి గెలుపు సందేహం లేదు. దేశం తరపున బ్రాహ్మణ పద్మావతమ్మ బ్రాహ్మణుల ఓట్లను ఆకర్షించ లేకున్నారు.

33 ఆనం వారి స్వంత వార్డు; కాంగ్రెస్ పసుపులేటి విజయ కుమార్‌కు స్వంత బలం కూడా వుంది. పోటీ నామ మాత్రం. టౌన్‌లో పెద్ద మెజారిటీ కాంగ్రెస్‌కు ఇక్కడే లభిస్తుంది.

34 వార్డులో మన్నారాచారి అనే కొయ్య గుర్రాన్ని పరుగెత్తించే ప్రయత్నం చేస్తున్నారు పుట్టా బలరామిరెడ్డి. ఆయనకూ వయస్సు అయిపోయింది కష్టమే. తెలుగుదేశం శ్రీనివాస కుమార్‌కు, స్వతంత్ర సుబ్బారావుకు పోటీ వచ్చేట్లుంది చివరకు.

35లో టిడిపి ఫేవర్ కన్పిస్తోంది. 36 లో స్వతంత్ర సందాని భాషా - కాంగ్రెస్ మొహిద్దీన్. దేశం హుస్సేనీలకు చెమట పట్టిస్తున్నాడు. సందానికి అనుభవం జాస్తి. కానీ అతన్ని ఓడించడానికి సిపిఎం స్పెషల్‌గా పనిచేస్తున్నది.

37 వార్డులో వేలూరు చిన పెంచలయ్య (కాం) వి. దశరథ రామయ్య (తె.దే) లలో ఎవరు గెల్చినా వంద లోపు తేడాతోనే; పోటీ అంత గట్టిగా వుంది.

38 లో ఆనందాచారి సులభంగా గెలవాలి. కాని దేశం సుబ్బారావు అంత ఈజీగా ఓటమి సంగీకరించేట్లు లేదు. 39 లో సిపిఎం అరిగెల రామమ్మ నామార్థమే; కాంగ్రెస్ నాగమణి ధామ్మ బాగుంది.

40 లో కాంగ్రెస్ అడ్రసు లేదు. సిపిఎం, తెలుగుదేశం స్వతంత్ర అభ్యర్థినుల మధ్యే పోటీ.

41 లో టిడిపి అభ్యర్థి శ్రీనివాసులు మంచి ఫైట్ ఇస్తున్నాడు. టిడిపి ప్రస్తావనే లేదు. త్రికోణంలో కాంగ్రెస మస్తాన్ రావుకు లాటరీ తగిలినా ఆశ్చర్యం లేదు.

42 లో కాంగ్రెస్ విజయమ్మ బెటర్ అంటున్నారు. పెద్ద పోటీ లేదు. 43 లో గెల్పిస్తానని కాంగ్రెస టిక్కెట్ మునాఫ్‌కు ఇప్పించిన హాజీ హైదర్ సాహెబ్ ఎందు వల్లనో ఉత్సాహంగా లేదు. తెలుగుదేశం యజ్ఞ నారాయణ మూర్తికి అవకాశాలు బాగున్నాయి.

44 వార్డులో ఎవరి గెలుపైనా యాదవుల మీద ఆధార పడి వుంటుంది. ఇప్పుడే చెప్పలేము.

స్థూలంగా ఇదీ నెల్లూరు మునిసిపల్ కౌన్సిలర్ల పరిస్థితి. ఏ పార్టీ ఎక్కువ మంది కౌన్సిలర్లను గెల్పించుకో గల్గితే ఆ ఛైర్మన్ అభ్యర్థి గెలుస్తాడు. కాంగ్రెస్‌కే ఎక్కువ సీట్లు వచ్చేట్లున్నాయి కాబట్టి వివేకానంద రెడ్డి బయట పడతాడేమో!

సానుభూతి...

దశాబ్దాలుగా మాలో ఒకరుగా మెలిగిన

మాతృత్వంత ఆప్తురాలు, శాంత స్వభావి, మంచి మనిషి

బెజవాడ లక్ష్మీకాంతమ్మ గారు

స్వర్గస్తురాలై మమ్ము శోకతప్త హృదయులను చేసింది. ఆమె ఆత్మకు భగవంతుని సన్నిధిలో చిరశాంతి కలుగాలని ప్రార్థిస్తున్నాము.

ఈ వయస్సులో జీవిత భాగస్వామిని కోల్పోయిన బెజవాడ గోపాలరెడ్డి గార్కి, వారి కుటుంబానికి మా సానుభూతిని తెలుపుతున్నాము.



ఏనుగ శ్రీనివాసులు రెడ్డి, సీతారామరెడ్డి
జనార్దన కృష్ణా రెడ్డి, అనంత పద్మనాభ రెడ్డి
తిక్కవరపు సీతారత్నమ్మ

మున్సిపాలిటీ

5 పేజీ కొరవ

ముఖ్య ముఖాలు తెలియడం లేదు. విహంగ వీక్షణంగా పరామర్శించు కుందాం!

1 వార్డులో స్వతంత్రుల ప్రాబల్యం జాస్తిగా వుంది. టిక్కెట్ నిరాకరింపబడిన జై ఆంధ్ర షాహెబ్, మాజీ కౌన్సిలర్ సుంకర చెన్నయ్య కాంగ్రెస్ ఓట్లను; సిపిఎం తిరుగుబాటు అభ్యర్థి తెలుగుదేశం ఓట్లను చీలుస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చిరునామా కనుక్కోవడం కష్టంగా వుంది!

2 వార్డులో సిపిఎం రహంతుల్లా మెరుగ్గా వున్నాడంటారు. కష్టపడనిదే కాంగ్రెస్ కామేశ్వరరావుకు ఆ లోటు పూడ్చుకోవడం కష్టం.

3 వార్డులో తెలుగుదేశం ఈశ్వరరెడ్డి పేరు బాగా వినృడుతూంది; కాంగ్రెస్ రఘురామ రెడ్డి ప్రవాసి; ఎల్లలు తెలుసుకునే సరికే పుణ్యకాలం గడిచి పోయేట్లుంది.

4 వార్డులో కాంగ్రెస్ శ్రీనివాసులు - మంకు వెంకటేశ్వర్లు బావ మరిది; నోరు కల్గినవాడు. యాదవులంతా సహకరిస్తే గట్టెక్కుతాడు. తెలుగుదేశం కనకయ్య గట్టివాడు; గట్టిపోటీ ఇస్తున్నాడు. తేడా స్వల్పం- ఫలితం చెప్పలేం!

5 వార్డులో చేనేత కారుల ప్రాబల్యం ఎక్కువ. టిడిపి విజయలక్ష్మి వారి ఆదరణ పొందుతున్నదని వినికిడి. కాంగ్రెస్ సుధారాణి చాలా కష్ట పడాలి.

స్వంత వార్డు కాకున్నా 6 వార్డులో ఆలపాటి దశరథ కుమారిని అదృష్టం వరించేట్లుంది. సిపిఎం స్వతంత్ర అభ్యర్థిని మాధవి, తెలుగుదేశం సరస్వతి ఓట్లను చీల్చుతున్నది.

7 వ వార్డులో కాంగ్రెస్ గౌరీ శంకర్ గ్యారంటీ అంటున్నారు. సిపిఎం అయిల్ బాష హిందువుల ఓట్లను ఆకర్షించ లేకున్నారు.

8 వార్డులో తెలుగుదేశం లక్ష్మికుమారి, పాత రోజుల్లో తాను కౌన్సిలర్‌గా వుండి ఏమీ చేయలేదన్న విమర్శతో ఇబ్బంది పడుతూంది. ఆ ప్రాబ్లం లేకుంటే కాంగ్రెస్ పేరూరి సుశీల ప్రచారం చేయడం కూడా వేస్టయి వుండేది.

మాజీ కౌన్సిలర్ శ్రీ వై. రామచంద్రయ్య నాయుడు కుమారుడు రంగారావు 9 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి. నాయుడు పలుకుబడితో గెలవగల డనుకుంటాము. ప్రత్యర్థి సిపిఎం కావడంతో పెద్ద కష్టం కాబోదు.

10 లో ఎటూ చెప్పలేము. కాంగ్రెస్ వెంకట్రావు కంటే, దేశం బుజ్జయ్య బెటరంటున్నారు; నిజమో కాదో తెలియదు.

11 లో కాంగ్రెస్ సుందర రావుకు అవకాశాలు జాస్తిగా వున్నా యంటున్నారు. తెలుగుదేశం దేవదాస్ ఎవరో ఓటర్లకు తెలియడం లేదు.

12వ వార్డులో కాంగ్రెస్ టిక్కెట్‌ను కోటంరెడ్డి యువసేన చేజిక్కించు కొంది. భానురాజును గెల్పించు కోవడం వారి బాధ్యత. ప్రత్యర్థి సిపిఎం కావడం వారి పనిని సులువు చేస్తున్నది.

ఎవరూ పట్టించుకుని ఏ పదవీ ఇవ్వక పోయినా కాంగ్రెసంటే తన ఆరో ప్రాణంగా భావించి, అదే లోకంగా బ్రతికే పందిళ్లపల్లి అరుణమ్మ 13వార్డుఅభ్యర్థిని; ఆమెకు ప్రత్యర్థిగా డాక్టర్ విజయకుమార్ భార్య ఉషారాణి (సిపిఎం) పోటీ చేస్తున్నారు. ఉషారాణి కోసం సిపిఎం ఎంత పోరాడినా అరుణమ్మను ఆపలేరను కుంటాము.

14 వార్డులో పోటీ తీవ్రంగా వుంది. తెలుగుదేశందే పై చేయి కావచ్చు

15 వార్డులో సిపిఎం ఉన్నం బసవయ్య, కాంగ్రెస్ కలవకూరు శ్రీనివాసులు రెడ్డితో పోటీ పడ్తున్నారు. లెక్క ప్రకారం బసవయ్యకు భయం వుండకూడదు. కౌన్సిలర్‌గా ఇది వరకే మంచి పేరున్న వాడు. కాని స్వర్గీయ కలవకూరు రాఘవ రెడ్డికి సన్నజనంలో వుండే అభిమానం శీనయ్యను గెల్పిస్తుందా? చూడాలి.

16 వార్డులో ఊటుకూరు లక్ష్మయ్య కాంగ్రెస్ అభ్యర్థి; తెలుగుదేశం కన్నన్ కంటే స్వతంత్రుడైన పూర్ణచంద్ర రావు నుంచి నిజమైన పోటీ ఎదుర్కొంటున్నాడు.

17 వార్డులో సిపిఎం శ్రీమతి అరిగల అంజమ్మ గత సారి కొద్ది తేడాతో ఓడారు. ఆ సానుభూతి పని చేయకుంటే కాంగ్రెస్ ధనశ్రీ గెల్వాలి.

18 వార్డులో ఎమ్మెల్యే పద్మశ్రీ తమ్ముడు రవికుమార్‌కు. సిపిఎం ఈశ్వరయ్య గట్టి పోటీ ఇస్తున్నారు. చివరకు గెల్చేది రవికుమారేనని భావించాలి.

19 వార్డు దేశం బండి సునీతకు అనుకూలంగా వుంది; కాంగ్రెస్ శ్రీలక్ష్మి ప్రచారానికి చాలడం లేదు. 20 వార్డులో కాంగ్రెస్ వనజాక్షికి ఢోకా లేదు గెలుపు గ్యారంటీ. 21 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మధుసూదన్ న్యాయవాది. తెలుగుదేశం రామమూర్తి జనాన్ని ఆకర్షించ లేకున్నాడు!

22 వార్డులో కాంగ్రెస్ రామచంద్రా రెడ్డి అనామకుడు. సిపిఎం మాదాల వెంకటేశ్వర్లును ఢీ కొనడం అతడికి అలివి కావడం లేదు.

23 వార్డులో అప్పల రాజరత్నం భార్య జయమ్మదే పై చేయిగా వుంది. దేశం నవమణి బలహీన పడిపోయింది.

24 వార్డులో కె.వి. రాఘవ రెడ్డి గెలుపు గురించి ఆలోచించాల్సిన పనిలేదు. ఎన్ని లక్షలు ఖర్చు పెట్టి అయినా రాఘవ రెడ్డిని ఓడించాలని [illegible] రెడ్డి కుమారులు. [illegible] నిలబెట్టి ప్రచారం చేస్తున్నారు. తెలుగుదేశం హేమచంద్రా రెడ్డికి వార్డులో కాటూన [illegible] దొరకడం లేదు. రాఘవ రెడ్డికి రాజరాజేశ్వరమ్మ [illegible] ఆ [illegible]!

25 వార్డులో మంచి పోటీ వుంది. కాంగ్రెస్ శ్రీనివాసులు, తెలుగుదేశం ఖాసి షాహెబ్ హోరా హోరీగా పోరాడుతున్నారు. కాంగ్రెస్‌దే విన్ కావచ్చు.

26లో కాంగ్రెస్ అభ్యర్థిని ఆసియా బలహీనురాలు. పోటీ దేశం ఇంద్రావతమ్మకు, స్వతంత్ర ఇందిరమ్మకు మధ్యే వుంటుంది.

27 వార్డులో కాంగ్రెస్ అరుణ కుమారి మంచి లీడ్‌లో వుంది. దేశం అన్నమేటి శిరీషసాయి స్థానిక రాజకీయ కుటుంబ సభ్యురాలైనా, వారి కుటుంబ సభ్యుల పై వున్న వ్యతిరేకతే ఆమెకు అననుకూలత.

28 వార్డులో చాట్ల నరసింహ రావుకు గట్టి పోటీ కూడా లేదు. తెలుగుదేశం చలపతి రావు మరీ వీక్. అయ్యవారు కౌన్సిలర్‌గా హ్యాట్రిక్ కొట్టేస్తారు.

29లో అరిగెల కోదండ రామయ్యను ఎదుర్కోవడం కాంగ్రెస్ పిండి సురేష్‌కు కష్టంగా వుంది. పోటీ తీవ్రం; ఫలితం చెప్పలేము. 30 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి బలహీను డంటారు.

(కొరవ 7 పేజీలో)

షేర్లు

2 పేజీ కొరవ

చెల్లడి చేయాలన్న నిబంధనను కూడా ప్రవేశ పెట్టబోతున్నారు.

రూపాయి విలువ దారుణంగా పడింది!

డాలర్‌తో రూపాయి మారక వ్యాపారంలో రూపాయి విలువ బాగా పడిపోయింది. స్పాట్ ట్రేడింగ్‌లో ఇది రు 32.15లకు దిగజారింది. గత రెండేళ్లలో రూపాయి విలువ ఎప్పుడూ ఇంతగా తగ్గలేదు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ఒకేసారి డాలర్ల కోసం మార్కెట్‌లోకి రావడంతో ఈ పరిణామం [illegible]

సవరణ

3.3.95 జమీన్‌రైతు 8వ పేజీ మొదటి కాలం సబార్డినేట్ జడ్జి కోర్టు నెల్లూరు బదులు గూడూరుగాను. I.A. No. 792/94గాను సవరించుకోమని మనవి.

పిడూరు నాగేశ్వరరావు
అడ్వొకేట్

శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానము

జొన్నవాడ - నెల్లూరుజిల్లా

వేలంపాట

R.C.No. A2/45/95 తేది: 28.2.95

ఈ క్రింది సూచించిన వేలం పాటలు 21.3.95తేది మధ్యాహ్నం 2.00గంటలకు దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గారి కార్యాలయము నందు కార్యనిర్వహణాధికారి గారిచే నిర్వహించబడును.

క్రమ సంఖ్య	పాట వివరము	పాట సమయమున చెల్లించ వలసిన ధరావత్తు రూ. పై
1.	కొబ్బరి చెక్కల సేకరణ హక్కు 1.4.95తేది నుండి 31.3.96 తేది వరకు (ఒక సంవత్సరం)	10,000.00
2.	తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కు 1.4.95నుండి 31.3.96 వరకు (ఒక సంవత్సరం)	2,000.00
3.	ప్రసాదములు విక్రయించుకొను హక్కు 29.4.95 తేది నుండి 28.4.96 తేది వరకు (ఒక సంవత్సరం)	5,000.00
4.	జొన్నవాడ గ్రామ సర్వే నెం. 15/2 విస్తీర్ణము ఎ.6.000 లోని మామిడి చెట్లు మరియు కొబ్బరి చెట్లు ఫల సాయము హక్కు 1.4.95 తేది నుండి 31.3.96 తేది వరకు (ఒక సంవత్సరం)	2,000.00
5.	దేవస్థానమునకు కావలసిన టిక్కెట్టు పుస్తకములు వగైరా 1.4.95 తేది నుండి 31.3.96 తేది వరకు అచ్చు వేసి సరఫరా చేయుటకు టెండరు ధరావత్తు	1,000.00

హెచ్చుపాట దారులు పాట తెగిన వెంటనే పాడుకొన్న మొత్తములో 1/3వ వంతు చెల్లించవలయును.

పాట షరతుల వివరములు కార్యాలయము నందు తెలుపబడును

జి. సుబ్రహ్మణ్యం
ఛైర్మన్

ఉ. పాండురంగారావు
సహాయ కమీషనరు మరియు
కార్యనిర్వహణాధికారి

నామినేషన్లు

4 పేజీ కొరవ

9వార్డు

వై. రంగారావు (కాం); మాదాల శ్రీమన్నారాయణ (సి.పి.యం); ఆర్. రమేష (బి.జె.పి); కె. ఆశీర్వాదం, కె. సుధాకరరావు, జి. మునికుమార్, సి. వెంకటేశ్వర్లు, బి. చంద్రశేఖరరెడ్డి, వి. ప్రసాద్, పి. మధుసూధనరెడ్డి, యం. అరెమ్మ, ఆర్. సుధాకర్, వి. వెంకటేశ్వర్లు- స్వతంత్రులు.

10వార్డు

యు. వెంకట్రావు(కాం); యస్. బుజ్జయ్య (తె.దే); వి. రామరాజు (సి.పి.ఐ); కె. మాలకొండయ్య, జి. మాల్యాద్రి, డి. నాగేశ్వరరావు, బి. శ్రీనివాసులు- స్వతంత్రులు.

11వార్డు

కె. సుందరరావు (కాం); పి. దేవదాస్ (తె.దే); ఎ. ఆంథోని, వి. అదిశేషయ్య, జి. శివకేశవులు, పి.ప్రభుదాస్, బి. మాల్యాద్రి, బి. చిన పెంచలయ్య, యు. రంగారావు- స్వతంత్రులు.

12 వార్డు

ఎ. భానుప్రసాద్ రాజు (కాం); వై. నాగేశ్వరరావు (సి.పి.యం); బి. సదాశివరావు (బి.జె.పి); జె. కోదండపాణి, యస్. సత్యనారాయణ -స్వతంత్రులు.

13వార్డు

పందిళ్లపల్లి అరుణమ్మ(కాం); వెలగపూడి ఉషారాణి(సి.పి.యం); బి. సుభద్ర (బి.జె.పి).

14వార్డు

చెన్నారెడ్డి సరోజనమ్మ (కాం); పి. నీరజ(తె.దే); జి. సుశీలమ్మ -(స్వ).

15వార్డు

కలవకూరు శ్రీనివాసులు రెడ్డి (కాం); ఉన్నం బసవయ్య (సి.పి.యం); గంది వెంకటతోట ప్రభాకర్ (బి.జె.పి); బి. ఇందిర, ఎ. చార్లెస్, యం. మధుసూదనరావు, టిమణయ్య, కె. రాఘవరెడ్డి, వి. రాధాకృష్ణబాబు, పి. లక్ష్మయ్య, పి. విజయ కుమార్ రెడ్డి, కె. సాయికృష్ణారెడ్డి -స్వతంత్రులు.

16 వార్డు

ఊటుకూరు లక్ష్మయ్య (కాం);పి. కన్నన్(తె.దే); సి. పూర్ణచంద్రకుమార్, పి. సుబ్రహ్మణ్యం - స్వతంత్రులు.

17 వార్డు

యస్. ధనశ్రీ (కాం); అరిగెల అంజమ్మ (సి.పి.యం); వై. జ్యోతి - (స్వ).

18 వార్డు

కె. రవికుమార్ (కాం); వై. ఈశ్వరయ్య (సి.పి.యం); పి. ఆనందబాబు, జె. జ్ఞానయ్య, వై. నాగేంద్రరావు, పి. ప్రేమసాగర్, కె. మధుసూధనరావు, పి రంగయ్య, బి. రామకృష్ణ, వై. రవికుమార్, యస్ విజయమోహన్, ఆర్ వేణు, కె. సుబ్రహ్మణ్యం, డి. సురేష్‌కుమార్- స్వతంత్రులు.

19 వార్డు

చలంచెర్ల శ్రీలక్ష్మి(కాం); బండి సునీత (తె.దే); సి. సుబ్బమ్మ(బి.జె.పి); పి. నరసమ్మ, పి. పద్మావతి, ఆర్.పోలమ్మ- స్వతంత్రులు.

20 వార్డు

కిలారి వనజాక్షి(కాం); డి. వెంకటరమణమ్మ (తె.దే); బి. శివలక్ష్మి (బి.జె.పి).

21వార్డు

బి. మధుసూదన్ (కాం); బి.రామమూర్తి (తె.దే); షేక్. అబ్దుల్ సలాం, ఆర్. అరవిందన్, జి. కామేశ్వరరావు, ఉప్పు బాబు భాస్కరరావు, షేక్ . మునీర్ జాన్, ఎ. రాజగోపాల్, పి. లీలావతి, బి. వెంకటేశ్వర్లు, కె. సుబ్రహ్మణ్యం, ఆర్. సురేష్ కుమార్ - స్వతంత్రులు.

22 వార్డు

కె. రామచంద్రారెడ్డి (కాం); మాదాల వెంకటేశ్వర్లు (సి.పి.యం); సి. సుందరరామిరెడ్డి (బి.జె.పి); డి. ఆదినారాయణ, యం. ఈశ్వరయ్య, షేక్. ఖాజారసూల్, పి. ఖాజావలి, సయ్యద్ ఖాదర్ సాహెబ్, షేక్ బాబూసాహెబ్, షేక్ మస్తాన్ సాహెబ్, సయ్యద్ రఫీ అహమ్మద్, కె. వెంకటాచలం, పి. విద్యాసాగర్, కె. సుదర్శన చక్రధారి, షేక్. సుల్తాన్ సాహెబ్- స్వతంత్రులు.

23వార్డు

అవుల జయమ్మ (కాం); టి. నవమణి(తె.దే.); అరవ నాగమ్మ (బి.జె.పి.); పి. కల్యాణి, ఆర్. కృష్ణవేణమ్మ, యం పెంచలమ్మ, బి. ప్రభావతి, పి. బాలమణెమ్మ, వి. భారతమ్మ, ఎ. మాధవి, పి. రత్నమ్మ, ఎ. రమణమ్మ, టి. వల్లియమ్మ, యస్. వసంతకుమారి, డి. శోభరాణి, సి. సుబ్బమ్మ, పి. సరోజనమ్మ- స్వతంత్రులు.

24వార్డు

కె.వి రాఘవరెడ్డి (కాం); చేవూరు హేమచంద్రారెడ్డి (తె.దే); వి. కరుపయ్య, యస్. చంద్రశేఖర రెడ్డి, కె. వరప్రసాద్, ఆర్. సుందరరాజన్, పి.సురేష్ రెడ్డి, కె. హరినారాయణరెడ్డి- స్వతంత్రులు.

25వార్డు

పి. శ్రీనివాసులు (కాం); షేక్. ఖాసిం సాహెబ్(తె.దే); ఓబిలి సుధాకర్ (బి.జె.పి); కె. అంబజగన్, బి. శ్రీనివాసులు, కె. సుబ్బరాయుడు, యం. చంద్రశేఖరయ్య, షేక్. ఖాసిం సాహెబ్, గౌస్ మొహిద్దీన్, షేక్. కరిముల్లా, యం. రవికుమార్, టి. దయానందరావు, పి. విజయకుమార్, కె. వెంకట చెన్నయ్య- స్వతంత్రులు.

26వార్డు

షేక్. ఆసియా (కాం); పి. ఇందిరావతమ్మ (తె.దే); పి. లక్ష్మి, డి. కృష్ణవేణి, కె. శకుంతలమ్మ, బి. ఇందిరమ్మ, కె. పద్మజ - (స్వ).

27వార్డు

యం. అరుణకుమారి (కాం); అన్నమేటి శిరిషాయి (తె.దే); ఆర్. పద్మావతమ్మ (బి.జె.పి); యస్. పెంచల నరసమ్మ- స్వతంత్రులు.

28వార్డు

దాట్ల నరసింహారావు (కాం); యం. వెంకటచలపతి (తె.దే); ఆర్. పద్మనాభరావు (బి.జె.పి); బి. చెంగారెడ్డి, బి. మురళీకుమార్, కె. నిరంజన్ రవికుమార్, యస్. వెంకారెడ్డి, యం. శ్రీనివాసులు, పి. ప్రభాకరరావు-స్వతంత్రులు.

29 వార్డు

పి. సురేష్‌బాబు(కాం); అరిగెల కోదండరామయ్య (తె.దే); కె. బాబు, నీల్లవెంకయ్య, యం.డి.యిస్మాయిల్, షేక్ బాబు- ఇండిపెండెంట్లు.

30వార్డు

యస్. దేవరాజులు (కాం); ఆర్. చంద్రశేఖరరెడ్డి (తె.దే); యం. రమణయ్య నాయుదు (బి.జె.పి); కె. రాఘవరెడ్డి, డి. బాలాజీ సింగ్, పి. వెంకట సుధాకరరెడ్డి, పి. విజయభాస్కరరెడ్డి, వి. వెంకటయ్య, వి. వెంకట కృష్ణారెడ్డి, యస్. వెంకటరమణరావు - స్వతంత్రులు.

31వార్డు

జానా మోహనయ్య (కాం); టి. పిచ్చిరెడ్డి (తె.దే); కె. చంద్రశేఖర్, పి. మునిప్రసాద్, యం. రాజశేఖర్, షేక్. అబ్దుల్ సలాం- స్వతంత్రులు.

32 వార్డు

రాళ్ళపల్లి సుబ్బలక్ష్మి (కాం); డా.జి. పద్మావతి (తె.దే); డా. బి. స్వరాజ్యలక్ష్మి (బి.జె.పి); కె. శేషమ్మ, పి. మణెమ్మ; పి. విజయకుమారి- స్వతంత్రులు.

33వార్డు

పి. విజయకుమార్ (కాం); షేక్. నజీర్‌అహమ్మద్. (తె.దే); షేక్. అహమ్మద్ బాష (సి.పి.ఐ); యం.డి. ఖలీలుద్దీన్ అహమ్మద్, కె. సుబ్బారావు, కె. శ్యామప్రసాదరెడ్డి, షేక్. అబ్దుల్ నజీర్, షేక్. సాదిక్, యస్. వేమకోటారెడ్డి- స్వతంత్రులు.

34వార్డు

బి. మన్నార్ ఆచారి(కాం); జి.శ్రీనివాస కుమార్(తె.దే); కె. మధు(బి.జె.పి); ఎ. మురళీ కృష్ణ, యస్. జగదీష్, చక్కా పుల్లయ్య, పి. రవికుమార్, పి. వెంకటేశ్వర్లు ఆచారి, వి. సుబ్బారావు- స్వతంత్రులు.

35వార్డు

యం.డి. మునీరుద్దీన్ (కాం); యస్. మల్లికార్జున(తె.దే); పి. యిలయాస్ ఖాన్, జి. నాగయ్య, టి. వెంకటేశ్వర్లు, నీల్ల వెంకయ్య, పి. ముంతాజ్ బేగం, యం.డి. మునీరుద్దీన్, యండి. షంషుద్దీన్, యం.డి. హుమయూన్, షేక్. షానవాజ్, షేక్ ఖాదర్ బాష, యస్.కె. మొహమ్మద్ షఫీ, సయ్యద్ గౌస్ మొహిద్దీన్, సయ్యద్ వాహిద్ అహమ్మద్- స్వతంత్రులు.

36 వార్డు

షేక్. మొహిద్దీన్ (కాం యస్. హెచ్. ఎ. హుస్సేన్(తె.దే); యస్. రాజేంద్రప్రసాద్, షేక్. అజీజ్ అహమ్మద్, షేక్. మొహిద్దీన్, షేక్. సిరాజ్, సయ్యద్ కాలేషా, సయ్యద్ సందానిబాష - స్వతంత్రులు.

37వార్డు

వేలూరు చిన పెంచలయ్య(కాం); వేలూరు దశరథరామయ్య (తె.దే); టి. నాగభూషణం (సి.పి.ఐ); పి. వెంకట రాజు(బి.జె.పి); ఎ. విజయకుమార్, వేలూరు ప్రసాద్, షేక్ బషీర్, షేక్ న్యామతుల్లా, షేక్. మక్బుల్ అలీ- స్వతంత్రులు.

38 వార్డు

పి. ఆనందాచారి (కాం); డి. సుబ్బారావు (తె.దే); ఎ. వేణుగోపాలాచారి, కె. సుబ్రహ్మణ్యం, యస్. వెంకటరమణయ్య, పి. రమణయ్య, యం. చంద్ర- స్వతంత్రులు.

39వార్డు

బి. నాగమణి (కాం); అరిగెల రామమ్మ (సి.పి.యం); ఉదయగిరి విజయ, టి. నాగేంద్ర, షేక్. ఫతిమా బషీర్, షేక్. అజమున్నీసా

40వార్డు

షేక్ కమ్రున్నీసా (కాం); పి.లక్ష్మమ్మ (సి.పి.యం); యిట్టా బుజ్జమ్మ, కె. అన్నమేరి, పీ. సుబ్బరత్నమ్మ, షేక్. కరీమాబి, షేక్. ఖాదరున్నీసా, కె.శాంతి- స్వతంత్రులు.

41వార్డు

పి. మస్తాన్‌రావు (కాం); ఆర్. వెంకటసుబ్బారావు(తె.దే); కె. శ్రీనివాసులు (బి.జె.పి); ఆట్టా శ్రీనివాసులు, కె. శ్రీనివాసులు, పి.శ్రీరాములు రెడ్డి, బి. మోహన్‌రావు, వి. అబ్బయ్య, వి.కృష్ణ, షేక్. బాబు -స్వతంత్రులు.

42వార్డు

టి. విజయమ్మ (కాం); కె. విజయమ్మ (తె.దే); అరవ మురిలక్ష్మి, అరవ వసంత, అరవ మదాలస, ఇంగిలే లత, కె. విజయమ్మ, కె. రూతమ్మ, ఎ. చంద్రలీల, - మెరి, ఆర్. ప్రమీల- స్వతంత్రులు.

43 వార్డు

యం.డి. అబ్దుల్ మునాఫ్ (కాం); యస్. యజ్ఞనారాయణ మూర్తి(తె.దే); పి. నాగేంద్ర (బి.జె.పి); ఉదతా వెంకటరావు, జి.శ్రీనివాసులు, పి. రాజశేఖర రెడ్డి, యం.డి. అబ్దుల్ మునాఫ్, యం.డి. అబ్దుల్ సుభాన్, ఆర్. ప్రభాకర్, రావుల వెంకటేశ్వర్లు గౌడ్, కృష్ణకుమార్, డి. వెంకటాచలం, హుసేన్ అహమ్మద్, యస్.డి. ఖుద్దూస్, షేక్. జిలాని బాష- స్వతంత్రులు.

44 వార్డు

యం. వెంకటరవి (కాం); చిట్టేపు ఈశ్వరయ్య (తె.దే); వై. వెంకటరమణయ్య (బి.జె.పి); కె. వెంకటయ్య, టి. శారద, టి. నాగయ్య, డి. శేషయ్య - స్వతంత్రులు.

రత్నమ్మ

మొదటి పేజీ కొరవ

అనుచరులు విజయవాడ సిటీ కాంగ్రెస్ నాయకుడ్ని రక్తం కారేటట్లు కొట్టి, గాయ పరచి నప్పుడే ఈ రౌడీ మూకలపై కఠిన చర్య తీసుకొని వుంటె ఆమె ఇళ్లు దగ్గర పెట్టుకొని ప్రవర్తించి వుండేది. కాని, అప్పుడెవరూ ఆ విషయం పట్టించుకోలేదు. రత్నకుమారి అనుచరులకు టిక్కెట్లు ఇవ్వరాదన్న నిర్ణయం పిసిసి తీసుకొని వుంది. దాన్ని నిక్కచ్చిగా అమలుచేసి వుండినా పరిస్థితి ఇంత లజ్జాకరంగా వుండేది కాదు. పరిశీలకులను పంపడం, వారు బిఫారాలు చేతిలో పెట్టుకొని రాత్రి తెల్లవార్లూ పోటీలో వున్న అభ్యర్థులందర్నీ పూగిసలాటకు గురిచేయడంతో ఉద్రిక్తత పెరిగి పోయింది.

పంచాంగం

16 తేది గురువారం హోలీ

మార్చి తిథులు

ఫాల్గుణ శుద్ధ:

తే 11 శని దశమి పూర్తిగ

తే 12 ఆది ఏకాదశి పూర్తిగ

తే 13 సోమ ఏకాదశి ఉ.గ. 6.58 వ

తే 14 మంగళ ద్వాదశి ఉ.గ. 7.43వ

తే 15 బుధ త్రయోదశి ఉ.గ. 8.01 వ

తే 16 గురు చతుర్దశి ఉ.గ. 7.44 వ

తే 17 శుక్ర పూర్ణిమ ఉ.గ. 7.00 వ

తరువాత పాడ్యమి రా.గ. 4.55 వ

స్వయంపాకుల శ్రీనివాసులు

నెల్లూరు సబ్ జడ్జి కోర్టులో

E.P. No. 120/93 in

O.S. No. 27/90

శ్రీరామ్ చిట్స్ & ఇన్వెస్టమెంట్స్ ప్రై లిమిటెడ్ రిప్రజెంటెడ్ బై యిట్స్ బ్రాంచి మేనేజరు -వాది/DHr

కె. హరినారాయణ రెడ్డి -ప్రతివాది/JDr

ఈ క్రింద కనుపరచిన ప్రతివాది తాలూకు స్థిరాస్తిని పైకోర్టు యెదుట 20.3.95 తేదిన ఉదయం10.30 నుండి 5.00 గంటల లోపల బహిరం గంగా వేలం వేయబడును. పాటలో పాల్గొన దలచిన వారు ఆ దినం పాడుకొనవచ్చును.

షెడ్యూలు

నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్‌లో చేరిన నెల్లూరు మునిసిపాలిటీలో చేరిన నెల్లూరు బిట్ - I పోస్టల్ కాలనీలోని ఆంధ్రకేసరి నగరు.. సర్వే నెం. 2022A/2రు భూమి లేఅవుటు చేయబడిన ప్లాను దాఖలా ప్లాట్లలో ప్లాటు నెం. 64 రు.

య 0.5 1/2 సమానము 33 1/3 అంకణములు స్థలమునకు హద్దులు.

తూర్పు: లే అవుటు రోడ్డు; దక్షిణం: ప్లాటు నెం. 65; పడమర: శంకరయ్య గారి ప్లాటు నెం. 47; ఉత్తరం: రత్నం గారి ప్లాటు నెం. 63.

ఈ హద్దులలోని 33 1/3 అంకణములు స్థలమున్నూ, ఈ స్థలమునకు గల యావత్తూ యీజిమెంట్ హక్కులున్నూ

వాటి విలువ రూ. 1,20,000/-

అమినా విలువ రూ. 2,80,000/-

పి. సురేంద్ర, పి. వేణుగోపాల్

Advocates for DHr

సీన్లు కత్తిరిస్తే పైకెళ్ళి అతికించుకొని వస్తున్నారు!

-సెన్సార్ అధికారి నిస్సహాయత

"[illegible] సెన్సార్ బోర్డు [illegible] ఏం ప్రయోజనం? అందుకే ఈ మధ్య మాటలు, పాటలు సన్నివేశాల్లో అశ్లీలత మితిమీరింది. దీనికి నేను ఏమీ చేయలేను" అన్నారు ఫిలిమ్ సెన్సార్ బోర్డు రీజనల్ డైరెక్టర్ కైలాస్ ప్రసాద్.

ముఖ్యమంత్రి అవుతున్న మమ్ముట్టి

[illegible] "[illegible] నాయుడులా ఉన్నారు" అంటే "ఈ [illegible] [illegible] చిత్రంలో [illegible]

[illegible] ఉంటుంది. టీ కొట్టు [illegible] ప్రవేశించి, చివరికి ముఖ్యమంత్రి అవుతారు కూడా. ప్రతి విజయవంతమైన మనిషి వెనుకా ఒక మహిళ ఉంటుంది కదా? అదే అమె అంటూ దూరంగా ఒక చెట్టు చాటున

విరామ కుర్చీలో విశ్రమించిన ఒక తారను చూపించాడాయన. ఆమె ఎవరా అని దగ్గరికెళ్లి చూస్తే- రోజా!

బాపు - ముళ్ళపూడి రచనలకు 50 ఏళ్ళు

బాపు తొలి బొమ్మ వేసి, ముళ్ళపూడి కథ రాసి ఇప్పటికి 50 ఏళ్లు అయింది. ఈ సందర్భంగా వీళ్ళిద్దరికీ అమెరికా 'తానా వరల్డ్' తెలుగు కాన్ఫరెన్స్‌లో ఘనంగా సన్మానం జరుగుతుంది.

> ఇవివి వెరైటీ అట!

ముఖాలు రంగుల్లో.. వస్త్రాలు నలుపులో!

"అల్లుడా ... మజాకా" చిత్రంలో అశ్లీలానికి అనర్హతకు ప్రాధాన్యత ఇచ్చిన డైరెక్టర్ ఇ.వి.వి. సత్యనారాయణ "ఆయనకి ఇద్దరు" చిత్రంలో కొత్త ప్రయోగం చేస్తున్నారు. [illegible] ఒక పాటలో నాయికా నాయకుల ముఖాలు కలర్‌లో ఉంటే వాళ్ళ కాస్ట్యూమ్స్, సెట్ మొత్తం నలుపు - తెలుపు రంగుల్లో చిత్రీకరించ బడతం; అదొక వెరైటీ!

తెలుగు అకాడమీ ఉగాది ఉత్సవాలు

సంగీత, సాహిత్య, సాంస్కృతిక రంగాలలో ప్రముఖులను ప్రతి సంవత్సరం ఉగాది పురస్కారాలతో గౌరవించడం [illegible] సమైక్యతను [illegible] తెలుగు అకాడమీ [illegible] సంవత్సర ఉగాదికి వివిధ రంగాలలో విస్తృతమైన కృషి చేసిన 50 మంది ప్రముఖులకు సత్కారం చేయబోతోంది. ఈ మహోత్సవానికి అక్కినేని నాగేశ్వర రావు అధ్యక్షత వహిస్తారు. కేంద్ర సమాచార శాఖామాత్యులు కె.పి. సింగ్ దేవ్, డాక్టర్ భీష్మనారాయణ సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని అకాడమీ గౌరవ అధ్యక్షులు పి. ఓబుల రెడ్డి తెలియజేశారు. తొలి తెలుగు ప్రపంచ మహాసభల మూలపురుషులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళ రావు, మాజీ విద్యాశాఖా మంత్రి ఎం.వి. కృష్ణారావు గార్లతో [illegible] ఏటి ఉగాది పురస్కా[illegible] బోతున్నవారు శైశాల [illegible] బ్రహ్మానందం, ప్రభు, ఢిల్లీ [illegible] ప్రభుదేవ, డాక్టర్ రాజశేఖర్, రాజేంద్ర ప్రసాద్, బాపినారాయణ రావు, ఎస్.వి. కృష్ణారెడ్డి, సింగీతం శ్రీనివాస రావు [illegible] రోజా [illegible] ఇళయరాజా, [illegible] వందేమాతరం శ్రీనివాస్, పిసుపాటి నరసింహ మూర్తి, వేమూరి రామయ్య, వి.వి. రాజేంద్ర ప్రసాద్, ప్రొఫెసర్ టి.ఎన్. కృష్ణన్, ఆర్. కృష్ణస్వామి, డాక్టర్ పద్మా సుబ్రహ్మణ్యం, ఎం.ఎస్. సదాశివం, డాక్టర్ గిరిజా[illegible] డిసౌజా, డాక్టర్ నందకుమార్, డాక్టర్ శివారెడ్డి, చలసాని గాంధీ, వాణీదేవి, విశ్వనాథన్, పెకుమళ్ల సీతారామం, గుంటూరు శేషేంద్ర శర్మ, వాకాటి పాండు రంగ రావు, వి. బాలు, శ్రీధర్, ఎస్. వెంకట రాఘవన్, డి.కె. ఆదికేశవులు, బేబీ ఐశ్వర్య, లక్ష్మి, బేబీ ఆరామ్బృదుల, మాస్టర్ ముత్తుకుమారప్పన్, మేగ్న సెథియా, వంశీకృష్ణ, కార్తీక్ వేదిమలర్, బేబీ ప్రియ.

16 మంది [illegible] విద్వాంసులకు [illegible] ప్రదానం చేయబడుతుందని అకాడమీ వ్యవస్థాపకులు [illegible] సమావేశ కర్త [illegible] తెలియజేశారు.

పండరీబాయి అస్వస్థత

[illegible] నోట్లో ఒక రబ్బర్ ట్యూబు "ప్రాణాహారం పోవడానికి గొంతులోకి ఈ గొట్టం తగిలించ బడిందండి" అంటూ పక్కనే [illegible] రామారావు [illegible] పండరీబాయి [illegible]

మద్రాసు సినిమా వార్తలు

[illegible] ఎప్పుడో [illegible]

[illegible] జరిగిన మర్నాటి రాత్రే లారీ చక్రం క్రింద నలిగి పోయిన [illegible]

(కొరప 10 పేజీలో)

> జుగుప్సాకర బూతుల వీధి భాగోతం!

అల్లుడా... మజాకా!

దర్శకుడు ఇ.వి.వి. సత్యనారాయణ "అల్లుడా మజాకా" చిత్రాన్ని చాలా చాలా గొప్పగా [illegible] సృష్టించడంలో తన మేధాశక్తినంతా వినియోగించాడు. అసభ్యతను ఆసక్తి దాయకంగా మలిచేందుకు తన అనుభవాన్నంతా రంగరించి పోశాడు. [illegible]

[illegible] దృశ్యం. ఈ చిత్రంలోని ఇద్దరు కథానాయికలను (రమ్యకృష్ణ రంభ) ఈ చిత్ర దర్శకుడు ఎంత గొప్పగా గౌరవించి మర్యాదలు చేశాడంటే, చిత్రంలో వారు ఎక్కడ కనిపించినా ఒంటి మీద చాలీచాలని పీలికల తోనే కనిపిస్తారు. అర్థ నగ్నంగా వాళ్ళు చెరువులో స్నానం చేస్తుంటారు. [illegible]

గిద్దలూరు గోపాలరావు

[illegible]

[illegible] ఒకతనంటాడు "పెళ్ళి కొడుకు మూడాల్సింది [illegible]" హాస్యనటుడు బ్రహ్మానందానికి ఆడ వేషం వేసి, విలన్ కోట సెంబయ్య (కోట శ్రీనివాస రావు) [illegible] పట్టించేందుకు ఆయన [illegible]

(కొరవ 10 పేజీలో)

జమీన్‌రైతు
సంవత్సరచందా రూ. 100/-
అర్ధసంవత్సర చందా రూ. 50/-
విడిప్రతిరూ. 2/-

కోవూరు సబ్ జడ్జి కోర్టులో

E.P. 28/91 : O.S. 139 / 86
S.B.I. సూళ్లూరుపేట rep by its Branch Manager - DHr

Vs

1. లేగా కోదండరామిరెడ్డి (died)
2. లేగా శాంతమ్మ
3. లేగా దయాకర రెడ్డి
4. లేగా సుధాకర్ రెడ్డి
5. లేగా మునీంద్ర రెడ్డి
6. పూండ్ల దేవసేనమ్మ -JDrs

వేలం ప్రకటన

డిక్రీ బాకీ రాబట్టుకొను నిమిత్తం JDr కు సంబంధించిన యీ క్రింది దాఖలా ఆస్తిని పై కోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోగా 17.4.95 తేదిన వేలము జరుగును. కావున పాటదారులు పాల్గొనవచ్చును.

షెడ్యూలు

నెల్లూరు రి.డి. యిలాకా కోవూరు సబ్.రిలో చేరిన రామన్నపాళెం గ్రామంలో మాగాణి భూమి

పట్టా నెం	సర్వే నెం.	విస్తీర్ణం	హెక్టార్లు
3	188	4-15	1-660
3	189	4-28	1-712
3	190	3-66	1-464
		12.09	4.836

DHr విలువ రూ. 59,000/-
అమీనా విలువ రూ. 2,40,000/-

S.L.V. రమణారెడ్డి
DHr అడ్వకేటు

కోవూరు సబ్ జడ్జి కోర్టులో

E.P. 10/91 : KOS 28/82
ఆంధ్రాబ్యాంకు, కోవూరు - DHr

Vs

1. M/s. కృష్ణారైస్‌మిల్, కోవూరు
ప్రొ. జి. యశోదమ్మ వగైరా - JDrs

వేలం ప్రకటన

ఈ క్రింది షెడ్యూలు దాఖలా JDr కు సంబంధించిన ఆస్తిని పై కోర్టు వారి ఎదుట వుదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోగా 27.3.95 తేదిన వేలము వేయబడును.

షెడ్యూలు

నెల్లూరు రి.డి. యిలాకా కోవూరు సబ్.రి.లో చేరిన కోవూరు టవున్ వార్డు నం. 3 (పాత వార్డు నెం. 2) లో 19 అం. స్థలములో లైసెన్సు నెం. 49 గల రైసుమిల్లు హద్దులు. (స్థలము నెం. 2-8-4) తూర్పు: గాదిరాజు రామయ్య యిల్లు; ఉత్తరం మరియు దక్షిణం: రోడ్డు; పడమర: చేజర్ల వరసారెడ్డి యిల్లు.

DHr విలువ రూ. 25,000/-
అమీనా విలువ రూ. 75,000/-

S.L.V. రమణారెడ్డి
DHr అడ్వకేటు

జనవాణి

3 పేజీ తరువాయి

వాటిని ప్రయోజన కరంగా మార్చాలని మనవి.

నెల్లూరు -ఎ. శ్రీనివాసులు.

సహన శీలురు తెలుగువారు!

దేశానికి తల మానికమైన ప్రధాన మంత్రి పదవిని ఎంతోకాలం కుల, మత, ప్రాంతాల కతీతంగా ఒకే ప్రాంతం వారు అలంకరించినా వారి అధికారాన్ని శిరసావహించాం. అప్పటి పరిస్థితులు వేరు. ఒక పార్టీ కేంద్రంలో రాష్ట్రాలలోనూ బలిష్టంగా వుండడంతో వారి అధికారం నల్లేరు మీద బండిలా సాగింది. బహుళ సాంప్రదాయాలు గల భారతదేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు తారుమారై ప్రజలు చైతన్య వంతులు కావడంతో ప్రధాన మంత్రి కుర్చీపై అందరి కళ్లూ పడుతున్నాయి. రాజీవ్ గాంధీ మరణానంతరం వుత్తరాది వారికి మ్రింగుడు పడక పోయినా, అన్ని అర్హతలు కల్గిన పివి నరసింహా రావును ఈ పదవి వరించడంతో పాత సాంప్రదాయానికి తెర పడింది. పార్టీకి బలం లేకపోయినా అందరి సహకారంతో క్లిష్ట పరిస్థితులను అధిగమించడం పి.వి.కే చెల్లింది. కానీ ఇంటి పోరును తట్టుకోలేక క్రమశిక్షణకు వుక్రమించడంతో పార్టీలో అంతః కలహాలు బయలు దేరాయి. పలు ఆరోపణలున్న మాజీ మంత్రి అర్జున్‌సింగ్ పార్టీకి విధేయుడినని ఒక వైపు చెప్పుకొంటూ మరో వైపు పార్టీని విమర్శిస్తూ తనకు తెలిసిన ఇంగ్లీషు, హిందీ భాషల్లో మాట్లాడుతుంటే చెవులప్పగించి వింటున్నాం. అదే నరసింహ రావు గారు ఈ వుత్తరాది రాష్ట్రాల సభల్లో హిందీ గాకుండా మరో భాషలో మాట్లాడి వుంటే అవకాశవాదులు ఎంత అపహాస్యం చేసేవారో? పార్టీలో చీలికకు ఉత్తర, దక్షిణ ప్రాంతాల తేడాను రెచ్చగొట్టడం శోచనీయం. "ఏ దేశమేగినా యెందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని" అనే స్ఫూర్తిని బాగా జీర్ణించు కొన్న తెలుగు వారిలో జాతీయ వాదం కొరవడక సహనంతో వున్నారు.

కొచ్చిన్ -ఎన్. రామచంద్రారెడ్డి

రైల్వే ప్రయాణికులపై భారం వద్దు!

రైల్వే శాఖ వార్షిక ప్రణాళిక కేటాయింపుల పై జరుగుతున్న మంతనాల సరళి ప్రయాణీకుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. బడ్జెట్‌లో రైల్వే శాఖకు నిధులు కేటాయించాలన్న విజ్ఞప్తిని ప్రణాళికా మండలి ఆమోదించే సూచనలు కన్పించడం లేదు. దరిమిలా రైల్వే ప్రయాణీకుల పై భారం వేసే ప్రమాదం కన్పిస్తోంది. సరకుల రవాణా హేతు బద్ధం చేసి, ఎగువ తరగతి ఛార్జీలు పెంచుతామని సూచన ప్రాయంగా చెబుతున్నారు. ఇవన్నీ తేనె పూసిన మాటలని గతానుభవాలను బట్టి అనుకోవచ్చు. రైల్వే బడ్జెట్‌లో రెండో తరగతి ప్రయాణ ఛార్జీలు క్రమం తప్పకుండా పెంచుతున్నారు. కాని రైల్వేలలో సౌకర్యాలు అరకొరగా వుంటాయి. ఛార్జీల పెంపులో మాత్రం ఏయేటి కాయేడు చెలరేగి పోతున్నారు. రెండవ తరగతి పైన కొద్ది మేరకు భారం వేసినా అది దూర ప్రయాణీకులకు మోయ లేనిదవుతుంది. కాబట్టి రైల్వేశాఖ ప్రయాణ ఛార్జీలు పెంచకుండా ఇతరత్రా మార్గాల ద్వారా వనరులు సమీకరించుకోవాలి.

కావలి -కె.ఎస్. రవి

కవితిక్కన నాటకం బాగుంది!

గ్రిద్దలూరు గోపాలరావు గారు రచించి, దర్శకత్వం వహించిన 'కవి తిక్కన' నాటకాన్ని 20 తేది టి.వి.లో చూడగలిగాము. ఈ ప్రదర్శన ఆద్యంతం కనులకు కట్టినట్లు వుండింది. నటీ నటులందరు చక్కగా నరిపోయారు ముఖ్యంగా తిక్కన పాత్రధారి ఎ. రఘురామయ్య పాత్ర పోషణ బాగుంది. తొలుత నాటిక సాయంత్రం ఆరు గంటల కని ప్రకటించి అరగంట ముందుగా మొదలెట్టారు. అందువల్ల మొదటి నుండి చూడలేకపోయాం. ఏ పుస్తకాలు చూసినా కవి తిక్కనకు నలుగురు భార్యలు ఉండినట్లు లేదు. మరి ఈ నాటికలో కవి తిక్కన భార్య నాల్గవ భార్యగా కన్పించింది.

నెల్లూరు -సి. శంకరదాస్

బిసి రిజర్వేషన్లు అమలు చేయాలి!

బిసి రిజర్వేషన్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నామ మాత్రంగా అమలు పరుస్తున్నాయి. ముఖ్యంగా యూనివర్శిటీలు బిసిల పై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ వారు ప్రాస్పెక్టస్‌లో బి.సి.లకు ఫీజు రాయితీ వున్నా ఆచరణలో అమలు జరపడం లేదు. దీనివల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు సమస్య లెదుర్కొంటున్నారు. అధికారులు రిజర్వేషన్లను సక్రమంగా అమలు జరిపేందుకు కృషి చేయాలి.

సంగం -పోట్ల శ్రీహరి

చిత్ర సమీక్ష

9 పేజీ తరువాయి

పంపుతారు. ఆడవేషంలో వున్న బ్రహ్మానందానికి రేప్ చేయించు కోవటం యిష్టమట. అందుకని కోట పెంటయ్య ఆడ వేషంలో వున్న బ్రహ్మానందాన్ని రేప్ చేసేందుకు పైన బడతాడు. నిజంగా రేప్ చేశాడా లేదా అనే విషయం తేల్చేందుకు ఒక డాక్టరమ్మ ఆడ వేషంలో వున్న బ్రహ్మానందం చీర విప్పి అతని మర్మావయాలు చూచి మూర్ఛబోతుంది. అసభ్యకరమైన ఈ దృశ్యాన్ని తన మోజు తీర్చుకుంటూ చాలా సేపు చూపాడు దర్శకుడు. "అల్లుడా మజాకా" అని పేరు పెట్టుకున్న ఈ చిత్రంలో ఆ పేరును సార్థకం చేసేందుకు అల్లుడు (చిరంజీవి) తన మజాకా అత్త మీద, ఆమె ఇద్దరి కూతుళ్ల మీద చూపుతాడు. ఎలాగంటే చీకట్లో వారి ఒంటి మీద గుడ్డల్ని తొలగించి, వారిని చుట్టు ముట్టి కేరింతలు కొట్టాడు. అలాగే అల్లుడి నోట్లో అన్నం ముద్దలు పెట్టున్న అత్తను "అత్తా ముద్దెట్టుకో" అంటాడు అల్లుడు. ఇలా చెప్పుకుంటూ పోతే మురికి కాలువను కదిలించినట్లవుతుంది. మరో విధంగా చెప్పాలంటే దర్శకుడు అసభ్యంగా, అసహ్యంగా, అర్ధ నగ్నంగా, అశ్లీల శృంగారాన్ని ప్రదర్శిస్తూ ద్వంద్వార్థపు సంభాషణలను పల్లిస్తూ లజ్జా, సిగ్గు వదిలేసి చిత్రమంతా వీర విహారం చేశాడని చెప్పాలి.

మాటలు వ్రాసిన పోసాని కృష్ణమురళికి అశ్లీల సాహిత్యం ఉగ్గుపాలతోనే అబ్బి నట్లుంది. "అచ్చేసిన ఆంబోతులా ఊరు మీద పడి కనపడ్డ దాని చీరల్లా చించేస్తాడు" "ఇదేమో పెళ్లి పీటల మీదనే కూర్చొని కన్ను గొట్టి సన్నాయి వాయించే వాణ్ణి సందులోకి రమ్మనే రకం" ఇలా ఎన్నో వున్నాయి మచ్చు తునకల్లా రచయిత ప్రతిభకు గర్వకారణంగా నిలిచేవి. వీటన్నిటికి సెన్సారు వారు ఆమోద ముద్ర వేసి వదలటం ఆశ్చర్యమే! ఏ విధంగానైనా ప్రేక్షకులను ఆకట్టు కోవాలన్న సంకల్పంతో దర్శక నిర్మాతలు దృశ్యాల్లో అశ్లీలతను, మాటల్లో అసభ్యతను పూర్తిగా చొప్పించారు.

దర్శక నిర్మాతల ప్రీత్యర్థం, చిరంజీవి అశ్లీలతను అసభ్యతను క్రింది నుంచి పైదాకా పులుముకున్నా, ఫైటింగుల్లో, నృత్యాల్లో తన స్థాయిని నిలబెట్టుకున్నాడు. రమ్యకృష్ణ, రంభల అంగాంగ ప్రదర్శన ఇది వరకే విన్నవించ బడింది. కోట శ్రీనివాస రావు, మహేష్ ఆనంద్ అసభ్యత, ఇతర బీభత్సాలు బాగా ప్రదర్శించారు. తల్లిగా లక్ష్మి గుర్తింపుకు రాలేక పోయింది. హీరో చెల్లి ఊహకు గూడా అదే గతి పట్టింది.

పచ్చి శృంగారాన్ని కళ్లప్పగించి చూస్తూ కోటి సంగీతం కమ్మదనం అందించటం మరచి పోయినట్లుంది. అశ్లీల అసభ్య దృశ్యాలను చూడటం యిష్టం లేకపోయినా తన విధి సక్రమంగా నిర్వహించింది కె.ఎస్. హరి కెమెరా.

ఘనత వహించిన మాటల రచయితే కథ గూడా వెలగబెట్టాడు. జుగుప్సా కరమైన వాతావరణానికి అనువుగా కథ వ్రాసుకో బడింది. సీతారాముడు ఆ ఊరి ప్రజల అభిమాని. అతడు ఏంచేసినా చెల్లుతుంది. విలన్లను చితక బాదుతాడు. ఒక హత్య కేసులో చిక్కుకుంటాడు. పోలీసు నుంచి తప్పించుకొని మారు వేషంలో నాటకమాడి విలన్లను హతమార్చి ఇద్దరు హీరోయిన్లను చెరో ప్రక్కా నిలబెట్టు కుంటాడు.

సినిమా

9 పేజీ తరువాయి

ఆరుతోంది. జయపూర్ చెయ్యి తగిలించు కోవాల్సిందే" అనిచెప్తున్నప్పుడు ఆమె కన్ను చెమ్మగిల్లింది. "కొత్త అనుభవం. ఒకే చెయ్యి ఉండే వాళ్ల పడే కష్టాలను తెలుసు కోడానికి భగవంతుడు నాకిలా చేశాడేమో!"

"మిమ్మల్ని చూడ్డానికి సినిమా రంగానికి చెందిన వారెవరైనా వచ్చారా?"

ఈ ప్రశ్నకు ఆమె భర్త రామారావు జవాబిచ్చారు" సంక్రాంతి పండుగ రోజున శివాజీ గణేశన్ గారొచ్చి అరగంట పాటు ఇక్కడే కూర్చొని ఓదార్చారు. కన్నడ హీరో రాజ్‌కుమార్ గారు ఆయన సతీమణితో కూడా వచ్చి వెళ్లారు. ఫోన్‌లో జయలలిత మాట్లాడారు. తమిళనాడు ప్రభుత్వం పాతిక వేలకు పైగా ధన సాయం చేసింది. కర్నాటక ప్రభుత్వం కూడా ధన సాయం చేసింది. రెండు వారాల క్రితం అర్జున, రేవతి, రోహిణి ఓ ఆదివారం నాతొచ్చి పరామర్శించారు"

"ఆర్థిక సమస్యలు ఏవైనా ఉన్నాయా?"

పండరీబాయి చేతులు జోడించింది "దేవుడి దయవల్ల అంతగా లోటు లేదు మా కొడుకులు ఏదో సంపాదిస్తున్నారు కదా" అందామె.

"మళ్ళీ నటించే ఉద్దేశ్యం ఉందా?"

"అందుకు సందేహమా? తప్పకుండా నటిస్తాను ఎంత కాలమని ఒక చోట ఊరికే కూర్చోగలను?" అంది.

ఆమె ఆత్మవిశ్వాసమే ఆమెకు శ్రీరామరక్ష!

"సూపర్ బ్రదర్స్"

నాగేంద్రబాబు, ఆలీ ప్రధాన పాత్రధారులుగా "సూపర్ బ్రదర్స్" చిత్రాన్ని నిర్మించ దలచినట్లు అమూల్య ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత తెలిపారు.

ఎవరి 'సంకల్పం' సూపర్ హిట్ అవుతుంది!

జగపతిబాబు హీరోగా ఎం.ఎం. రత్నం స్వీయ దర్శకత్వంలో నిర్మించే చిత్రం "సంకల్పం"; కె. విశ్వనాథ్ దర్శకత్వంలో బాలు నిర్మించే చిత్రం పేరు "శుభసంకల్పం"! రెండింటిలో ఏ చిత్రం సూపర్ హిట్ అవుతుందో?

"వంశానికొక్కడు"

"బాలకృష్ణ సరసన రమ్యకృష్ణ ఆమని నాయికలు" అన్నారు కృష్ణప్రసాద్. ఈయన నిర్మించే శ్రీదేవి మూవీస్ "వంశానికొక్కడు" చిత్రానికి శరత్ దర్శకుడు.

50 ఏళ్ల క్రితం

3 పేజీ తరువాయి

ఏప్రెల్ 1తేది ముందే "విద్యాలయ వ్యవహర్త నియుక్రోలు" గారికి వ్రాసుకోవాలి.

భిక్షాటనా పూర్వక శ్రీ త్యాగరాజ స్మరణోత్సవ సభ

పై సభకు రూ. 1116/- రూపాయలు లేక 116/- రూపాయలు విరాళాలుగా ఇచ్చు ఉన్న దాతలు వారి అడ్రసులు మరియున్ను, వారి యింటి నెంబరు తెలియక పోయినను, 21.03.95నుండి 27.3.95వరకు జరుగు శ్రీత్యాగరాజ స్మరణోత్సవాల కార్యక్రమ పత్రములు వారికి అందవలె క్రింది అడ్రసుకు వచ్చుగాని లేక 21 వ తేది టౌన్‌హాల్ వద్ద గాని తీసికొన గోరుచున్నాము మరియు వారి సరియగు అడ్రస్ తెలుప వలసినదిగా కోరుచున్నాను.

డా. వై.వి. శాస్త్రి
15/841, వెంకట్రామాపురం, నెల్లూరు.

సణుగుడు

4 పేజీ తరువాయి

కోసం పేజీ స్థలం వెచ్చిస్తున్నారు. ఫోటో కూడా వేస్తే వా కోరికా తీరుతుంది! ఆ పుణ్యం కట్టుకోండి సార్!

ఒక పెద్ద దినపత్రికకు అధినేత కాక, వేల కోట్లరూపాయల వ్యాపారం చేసే పారిశ్రామిక వేత్తగా ఎదిగిన మాగుంట సుబ్బరామరెడ్డిగారు అల్ప స్వల్ప విషయాలపై ఎందుకిట్లా మనసు పాడు చేసుకుంటున్నారో, స్థాయి మరచి ప్రవర్తిస్తున్నారో అర్థమే కాదు. ఆయన స్థాయి కలిగిన పారిశ్రామిక వేత్తలు దేశంలో వేళ్లమీద లెక్కపెట్టదగి వుంటారు. పత్రికా విలేఖరులు ఆ స్థాయి కల్గిన ఇండస్ట్రియలిస్టుల ఇంటర్వ్యూ సంపాదించాలంటే రోజుల తరబడి ఎదురు చూడవలసి వుంటుంది. అటువంటిది, ఆయన నాకోసం ఇంత సమయం వెచ్చించి ఆలోచిస్తున్నాడంటే, గంటల తరబడి కన్పడిన వాడి దగ్గరల్లా చర్చిస్తున్నాడంటే నిజంగా ఆయన్ను చూసి జాలిపడాల్సిన సంగతే కదా? నన్ను తన సమస్థాయి వాడిగా గుర్తించాలి కదా!

సుబ్బరామరెడ్డిగారి గురించి వ్యక్తిగతంగా కాని, వారి వ్యాపారాల గురించి గాని జమీన్‌రైతు ఎప్పుడూ పల్లెత్తు మాట అనలేదు; విమర్శించలేదు. పైగా పారిశ్రామికంగా వారి ఔన్నత్యం జిల్లాకు గర్వకారణమని పలుమార్లు వ్రాశాము. రాజకీయాల విషయంలోనే వారి అభిప్రాయలతో జమీన్‌రైతు విబేధించేది. తమకు పదవి, పలుకుబడి, అధికారం, సమాజంలో స్థాయి, తద్వారా మరింత ధనార్జన కల్పించిన కాంగ్రెస్ పార్టీని వ్యక్తిగత దురహంకారంతో, దురభిప్రాయాలతో, దురూహలతో దెబ్బతీయడం మంచిది కాదనే మేము వ్రాసింది, వ్రాస్తున్నది! తమ దగ్గర డబ్బు వుందికాబట్టి జనమంతా తామెటు చెప్తే అటు ఓటు వేయాలని, కాంగ్రెస్ వాదులంతా తమ మోచేతి నీళ్లు త్రాగాలని, పదవులేవి వచ్చినా తమ దివాణంలోని వారికే దక్కాలని, తమను వ్యతిరేకించే వారందరూ కాంగ్రెస్ ద్రోహులని, తమ డబ్బుచుట్టూ గిరికీలు కొట్టేవారే కాంగ్రెస్‌లో వుండడానికి అర్హులన్నట్లు సుబ్బరామరెడ్డి గారు వ్యవహరించడాన్ని మేము ఖండించాము; అది తప్పని చెప్పాము. ఆ దురహంకారంతో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు వెదజల్లి కాంగ్రెస్ ఓటమికి కృషి చేయడాన్ని నిరసించాము. ఇదొక్కటే మేము చేసిన నేరం!

జనార్దన రెడ్డి చెప్తే మేము తన పై విమర్శలు చేస్తున్నామని ఆయనకొక దురభిప్రాయం. జనార్దన రెడ్డి గారితో ఆయనకు, ఆయన కుటుంబానికి ఎటువంటి సన్నిహిత సంబంధాలు వుండేది అందరికీ తెలుసు. ఆయన్ను రాజకీయంగా పెంచిందీ జనార్దన రెడ్డి గారే! తాము ఆయనింటికి నిత్యం రాకపోకలు సాగిస్తూ ఆయనపై ఈ ఆరోపణ చేయడం ఎంత వరకు సమంజసం? జమీన్‌రైతు ఎప్పుడూ ఒకరు చెప్తే వార్తలు వ్రాయదు; విమర్శలు చేయదు.

"శాంత మూర్తి, దయాగుణ సంపన్నుడు, దాన కర్ణుడు, ఆపదలో వుండే వాడిని ఆదుకునే వాడు" అయిన సుబ్బరామి రెడ్డి గారి మీద విమర్శలు చేయడానికి జమీన్‌రైతుకు నోరెలా వచ్చిందని అడి పోసుకున్నారు ఆ 'ఉదయం వార్త'లో! అయితే వ్యక్తిగా అవి ఆయన సుగుణాలై వుండవచ్చు; కాని రాజకీయ వాదిగా కాదు. అయినా మేమెప్పుడూ ఆయన్ను వ్యక్తిగతంగా విమర్శించలేదు; ఆయన రాజకీయాన్ని మాత్రమే తప్పు పట్టాం! అటువంటప్పుడు విమర్శకు ఆ సుగుణాలు అడ్డెట్లా అవుతాయి?

"జిల్లాలో వుండే ఎందరో సంపన్నులు ఎంగిలి చేతితో కాకిని విదిలించే వారు కాదని, ఎవరికీ సహాయ పడరని, సుబ్బరామ రెడ్డి గారు మాత్రం ఆపదలో వుండేవారిని ఆదుకొంటారని, అటువంటి ధండాలురను విమర్శించకుండా తమ పై వ్రాయడం దుర్మార్గమని ఉదయంలో ఆక్రోశం వెళ్లగక్కారు. జిల్లాలోని సంపన్నుల మీద అన్యాయమైన అభాండం ఇది. దాతృత్వానికి, దాన గుణానికి మాగుంటవారే కాదు. ఇతర నెల్లూరు సంపన్నులెందరో గణుతికెక్కి వున్నారు. స్వర్గీయ దొడ్ల సుబ్బారెడ్డి వంటి వారు తమ వదాన్యతతో పెద్దాస్పత్రిని, డిగ్రీ కాలేజిని స్థాపించి జిల్లా ప్రజలకు శాశ్వ తోపకారం చేశారు. సర్వోదయ కాలేజి, కెఎసి కాలేజి వైశ్యుల దాతృత్వంతో స్థాపించ బడిన సంస్థలు. నిప్పో ఓబుల రెడ్డి గారు తడలో ఆస్పత్రి నెలకొల్పారు. జిల్లాలోని ప్రతి ప్రధాన గ్రామంలో స్థానిక సంపన్నుల వదాన్యతతో వందలాది స్కూళ్లు, కాలేజిలు, ఆస్పత్రులు స్థాపించ బడ్డాయి. దొడ్ల చెంచు రెడ్డి గారి సాయంతో దర్గామిట్ట జీవప హై స్కూలు, మహిళా గ్రంథాలయం నడుస్తున్నాయి. స్వర్గీయ ఆర్‌ఎల్ రెడ్డి భూరి విరాళంతో చిన్న పిల్లల ఆస్పత్రి ఏర్పడి వేలాది పేద పసి కందులకు ప్రాణ దానం చేస్తున్నది- స్వర్గీయ తిక్కవరపు రామిరెడ్డి గారి దాతృత్వంతో టిబి ఆస్పత్రి, కస్తూరిదేవి విద్యాలయం, కవిగిరి కాలేజి వంటి సంస్థలు శాశ్వత రూపం సంతరించుకున్నాయి; కోవూరు టిఎస్‌సి జూనియర్ కాలేజికి తన యువదాస్తిని కరిగించి ధారపోశారు ఆ వైశ్య ముఖ్యుడు. గూడూరులో సంపన్నుల దాతృత్వం ఫలితంగా ఏర్పడిన సంస్థలెన్నో! జిల్లాలోని సంపన్నులు తమకున్న దానిలో కొంత సమాజ సేవకు వెచ్చించడానికి ఎప్పుడూ వెనుకాడలేదు. వారిని ఎంగిలి చేతితో కాకిని విదల్చని వారనడం దుర్మార్గం. నిజానికి మాగుంట సుబ్బరామ రెడ్డి గారు నెల్లూరు జిల్లా ప్రజల కోసం, వారి కుపకరించే సంస్థ ఏదైనా నెలకొల్పి వున్నారా? వారే ఆలోచించు కోవాలి! రాజకీయోత్సాహంతోనే, పొగడ్తలకు పొంగిపోయి తమ దగ్గరకు వచ్చే వారికో చేతికి ఎముక లేకుండా డబ్బు విసిరి వేయడం దాతృత్వం కాదు; అది దుబారా అవుతుంది! దాని వల్ల ప్రజలకు జరిగే మేలేదీ లేదు.

'మాగుంట సుబ్బరామ రెడ్డి గారి పై జమీన్‌రైతుకు ఎందుకింత పగ?' అని ప్రశ్నించింది ఉదయం. ఆయన మీద నాకెందుకు పగ? అంతటి కుబేరుడి పై పగబట్టే శక్తి నాకెక్కడిది? 'పిచ్చి రాతలు మానుకోకపోతే రెండు చెంపలూ పగుల గొట్టాల్సి వస్తుంది, చేతులు కాలక విచారించి లాభం లేదని హెచ్చరిస్తున్నాము" అని వ్రాశారు. హెచ్చరికలు, బెదరింపులు చేయడం మరీ చవక బారుగా వుంటుందండీ; అయినా హెచ్చరిక అన్న పదం వాడకుండా కూడా హెచ్చరిస్తున్నట్లు తెల్పడానికి సున్నితమైన భాష వుంటుంది. అంత పెద్ద పత్రిక నడుపుతూ ఇంత చిన్న వాక్యం వ్రాసే భాషా పరిజ్ఞానం కూడా లేకుంటే ఎట్లా? ఏది ఏమైనా సుబ్బరామ రెడ్డి గారు తన పత్రికలో జమీన్‌రైతుకు, నాకు అంత ప్రాముఖ్యత ఇచ్చి, పతాక శీర్షికలో ప్రచారం కల్పించినందుకు, మరొక సారి నా ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నాను; అదే స్థాయిలో మళ్ళీ మళ్లీ వ్రాయాలని కోరుకుంటున్నాను.

పడుగుపాడు గ్రామపంచాయితీ, నెల్లూరు జిల్లా

టెండరు ప్రకటన

R.O.C. 44/95 తే 4.3.95 ది

నెల్లూరు జిల్లా కోవూరు మండలము పడుగుపాడు గ్రామపంచాయితీకి 1995 - 96 సం.నకు ఈ దిగువ తెల్పిన వస్తువులు సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు ఈ గ్రామ పంచాయితీ కార్యనిర్వహణాధికారి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని 21.3.95 తేది మంగళవారం సాయంకాలం 3 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును. టెండరు దాఖలు చేయువారు ఆయా ఐటమ్సుకు ఎదురుగా నిర్ణయించబడిన ధరావత్తు మొత్తము చెల్లించి రశీదు పొంది సదరు రశీదును టెండరు ఫారమునకు జత పరచవలయును. ఆమోదించబడిన టెండరు దారుడు వస్తువుల సరఫరా తమ స్వంత ఖర్చులతో పడుగుపాడు గ్రామపంచాయితీ కార్యలయమునకు చేర్చవలెను. మిగతా వివరములు కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	చెల్లించవలసిన ధరావత్తు రూ.
1.	1995 - 96 సం.నకు స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుటకు	50.00
2.	1995 - 96 గొట్టపు బావులకు సంబంధించిన విడిభాగములు	50.00
3.	1995 - 96 డీప్‌బోర్‌వెల్స్ (ఇండియన్ మార్కు II) సంబంధించిన విడిభాగములు	25.00
4.	1995 - 96 నకు PWSS పంపులకు సంబంధించిన విడి భాగముల సరఫరా	50.00
5.	PWSS విద్యుత్ మోటార్లు రీవైండింగు చేయుట - పంపుల బాల్ బేరింగ్స్ వగైరా విడి భాగములు వేసి రిపేరు చేయుట అవసరమైన విడి భాగములు వాటి రేట్లతో సహా చూపవలెను.	25.00
6.	పబ్లిక్ హెల్తు సిబ్బందికి యూనిఫారం (బిన్ని ఆథరైజ్డ్ కంపెనీవి మాత్రము) సరఫరా మరియు పాదరక్షల సరఫరా	50.00
7.	పబ్లిక్ హెల్తు సిబ్బందికి కొబ్బరి చమురు సబ్బులు సరఫరా	25.00
8.	పబ్లిక్ హెల్తు పరికరములు (సున్నము, బ్లీచింగ్ పౌడరు - రెడ్‌క్రాస్ ఫినాయిలు, టెంకాయ చీపుర్లు, వెదురు గంపలు - పారలు, సైడు పారలు - BHC 50% గమాక్సిన్, PH ఎద్దుకు అగ్రిమెన్ మందు	25.00
9.	P.H. ఎద్దుకు తవుడు - వులవలు సరఫరా చేయుట (కిలో 1టికి రేటు	25.00
10.	P.H. ఎద్దుకు ఎండు గడ్డి సరఫరా చేయుట (30 కిలోలు మోపు 1టికి రేటు)	25.00
11.	పబ్లిక్ హెల్తు చెత్త బండికి 500 - 19 సైజు టైర్లు - ట్యూబులు సరఫరా	25.00
12.	విద్యుద్దీపముల విడి భాగములు కలెక్టరు గారిచే ఆమోదించబడిన రేట్ల ప్రకారము వారిచే ఆమోదించబడిన కంపెనీల నుండి గాని వారిచే నియమించబడిన ఆథరైజుడు డీలర్ల నుండి గాని కొనుగోలు చేయువిషయము	500.00
13.	పంచాయితీలో చెడిపోయిన గొట్టపు బావులను పెరికి మరలా వేసి బాగుచేయుట కూలీలతో సహా (రేటు కాంట్రాక్టు పద్ధతి)	25.00
14.	పంచాయితీ పబ్లిక్ హెల్తు చెత్త బండి రిపేరు చేయుట	25.00
15.	పబ్లిక్ హెల్తు సిబ్బంది వీధులను శుభ్రపరచి పోగు చేయబడిన చెత్త చెదారము కంపోష్టు యార్డుకు తోలుటకు రోజు వారి బాడుగ నెలలో 4 రోజులు మాత్రమే ఆయిలు ఖర్చు; డ్రైవరు ఖర్చులతో కలిపి ట్రాక్టరు ద్వారా తోలుటకు ట్రాక్టరు 1 రో. రేటు	50.00
16.	1995 - 96 సం.నకు కాంట్రాక్టు బేసిస్ పద్ధతి పై నెల1 టికి ఫిక్సెడ్ జీతము పై పంచాయితీకి ఒక ఆఫీసు వాచ్‌మన్ -కం -గార్డెనర్‌ను శ్రీ నెల్లూరు జిల్లా కలెక్టరు వారి ఉత్తర్వులు పొందిన తర్వాత నియమించు కొనుటకు టెండరు.	25.00
17.	1995 - 96 సం.నకు కాంట్రాక్టు బేసిసు పద్ధతి పై నెల1టికి ఫిక్సెడ్ జీతము పై ఇద్దరు పారిశుధ్యపు సిబ్బంది స్వీపర్లను శ్రీ నెల్లూరు జిల్లా కలెక్టరు వారి ఉత్తర్వులు పొందిన తర్వాతనే నియమించు కొనుటకు టెండరు.	25.00
18.	వీధి విద్యుద్దీపములు (ట్యూబులు, చోకులు, స్టార్టర్లు) వగైరా విడి భాగములు బిగించి రిపేరు చేయుటకు శ్రీ నెల్లూరు జిల్లా కలెక్టరు వారి ఉత్తర్వులు పొంది నెల 1టికి ఫిక్సెడ్ జీతము పై నియమించు కొనుటకు టెండరు.	25.00

వేలం ప్రకటన

ఈ దిగువ తెల్పిన అంశములకు 22.3.95 తేది బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుండి పడుగుపాడు గ్రామ పంచాయితీ కార్యాలయము వద్ద బహిరంగ వేలం పాట వేయబడును. పాటలో పాల్గొను వారు ఆయా అంశములకు ఎదురుగా చూపబడిన ధరావత్తు చెల్లించి వేలం షరత్తులకు లోబడి పాటలో పాల్గొన వలయును. మిగతా వివరములు కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(1)	కంపోస్టు వేలం 1992 - 93; 1993 - 94; 1994 - 95 3 సం.లకు	50.00
(2)	పంచాయితీకి వచ్చు పాత వార్తా పత్రికలు 1994 - 95 సం.	25.00
(3)	పాత పనికి రాని PWSS బోరింగు పంపులకు సంబంధించిన పాత యినుప సామాన్ల వేలం 1994 - 95 సం.	25.00
(4)	పాత పనికి రాని విద్యుద్దీపముల విడిభాగములు 1994 - 95 సం.	25.00

విన్నకోట వెంకటరమణయ్య

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, I/C

పడుగుపాడు గ్రామపంచాయితీ, నెల్లూరు జిల్లా

భక్తిపూర్వక శ్రద్ధాంజలి!

న జాయతే మ్రియతే వా కదాచి న్నాయం భూత్వా భవితా వా న భూయః
అజో నిత్యః శాశ్వతో యం పురాణో న హన్యతే హన్యమానే శరీరే



స్వర్గస్తురాలయిన

మాతృమూర్తి శ్రీమతి టి. రుక్మిణమ్మ

(స్వర్గీయ తిక్కవరపు బాబురెడ్డి గారి సతీమణి)

పూజ్యనీయులయిన మా తల్లిగారు శ్రీమతి టి. రుక్మిణమ్మ గారు 1.3.95 బుధవారం సాయంత్రం 5.30 గంటలకు మమ్ములను దుఃఖసాగరంలో ముంచి స్వర్గస్తురాలయినారని తెలుపుటకు చింతిస్తున్నాము.

పెద్ద కర్మ:11.3.1995 ఉదయం రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ సుబ్బరామిరెడ్డి గారి గృహంలో జరుగును. వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...

టి. రాజగోపాల్‌రెడ్డి, టి. సుబ్బరామిరెడ్డి (కుమారులు)

కోడళ్ళు

శ్రీమతి ఊర్మిళా చంద్రశేఖరరెడ్డి, శ్రీమతి రాజేశ్వరమ్మ రాజగోపాల్‌రెడ్డి, శ్రీమతి ఇందిరా సుబ్బరామిరెడ్డి

కుమార్తె: శ్రీమతి సులోచనా రెడ్డి, అల్లుడు: జి. శ్రీనివాసులు రెడ్డి

మనుమలు

జి. శివకుమార్‌రెడ్డి, టి. వెంకట్రామిరెడ్డి, టి. వినాయక రవి రెడ్డి, టి. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టి.వి. సందీప్‌రెడ్డి

మనుమరాండ్రు: జి. ఉమారెడ్డి, జి. అపర్ణ రెడ్డి మరియు బంధుమిత్రులు.

Edited, Printed and Published by N. Dolendra Prasad at ZaminRyot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.